జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 24, జూన్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# సజ్జల నన్ను చంపేయమన్నాడు..!

- సజ్జల నన్ను చంపమని పోలీసులకు చెప్పాడు
- జ్యుడియషల్ ప్రివ్యూ కమిషన్ ఏర్పాటుచేయాలి
- జగన్ బాధితులను బాబు సర్కారు ఆదుకోవాలి
- ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక ఛైర్మన్ కె.ఆర్. సూర్యనారాయణ సంచలన ఆరోపణలు

విజయవాడ,
జగన్ సర్కారులో చక్రం తిప్పిన నాటి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక ఛైర్మన్ కె.ఆర్. సూర్యనారాయణ సంచలన ఆరోపణలు చేశారు. సజ్జల తనను చంపమని పోలీసులను ఆదేశించారని వెల్లడించారు. తన కుటుంబాన్ని వేధించిన పోలీసు అధికారులు రావి సురేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దినపత్రికలో తనపై వచ్చిన వార్త ఆధారంగా నాటి సీఎస్ జవహర్‌రెడ్డి తనపై చర్యలు తీసుకోవడానికి సిద్ధపడ్డారన్న సూర్యనారాయణ.. మరి జవహర్‌రెడ్డిపై వచ్చిన ఆధారంగా జవహర్‌రెడ్డిపై కూడా చర్యలు తీసుకోవాలి కదా? అని ప్రశ్నించారు. తనను చంపేయమని సజ్జల పోలీసులను ఆదేశించటం తన డ్రైవర్ కూడా విన్నాడన్న సూర్యనారాయణ.. జగన్‌రెడ్డి-





సజ్జల వల్ల నష్టపోయిన వారికి చంద్రబాబు సర్కారు న్యాయం చేయాలని కోరారు.

ఆ మేరకు జ్యుడియషల్ ప్రివ్యూ కమిషన్ ఏర్పాటుచేయాలని సూచించారు. చంద్రబాబును కలిస్తే నిన్ను దేవుడు కూడా కాపాడలేడని సజ్జల పోలీసులతో బెదిరించాడని, సూర్యనారాయణ ఇంకా దొరకలేదా?



దొరికితే చంపేయండి అని పోలీసులకు సజ్జల ఆదేశాలిచ్చారని వెల్లడించారు.

సూర్యనారాయణ ఇంకా ఏమన్నారంటే..." వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్నానని నన్ను అణచి వేయాలని చూశారు. ఏ కేసు పెట్టారో కూడా చెప్పకుండా విచారణకు పిలిచి నన్ను, నా కుటుంబాన్ని వేధింపులకు మిగతా..2లో



## కేసీఆర్‌కు కాంగ్రెస్ మరో షాక్

- కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్
- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్
- పోచారం షాక్‌తో కోలుకోని బీఆర్ఎస్
- అంతలోనే మరో ఎదురుదెబ్బ

(అన్వేష్)
ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా గెలవని బీఆర్ఎస్‌కు శరపరంపరంగా షాకులు తగులుతున్నాయి. రెండు రోజుల క్రితమే కేసీఆర్‌కు ఝలక్ ఇచ్చి, కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్, సీనియర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఇచ్చిన షాక్ నుంచి ఇంకా కోలుకోని కేసీఆర్‌కు.. తాజాగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ మరో ఝలక్ ఇచ్చారు. ఆయన కారు దిగి కాంగ్రెస్‌లో చేరారు.



కాంగ్రెస్‌లో చేరిన సంజయ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్‌లో చేరుతున్నానని, రేవంత్‌రెడ్డి సారథ్యంలో మిగతా..2లో

## దోస్త్ మేరా దోస్త్..

- గుంటూరు బిడ్డలకు దక్కిన గౌరవం
- చిన్ననాటి స్నేహితులు..ఇప్పుడు రెండు రాష్ట్రాలకు డీజీపీలు
- ద్వారకా- శ్రీనివాస్ కు డీజీపీ పట్టం
- ఏపికి ఒకరు.. పాండిచ్చేరికి మరొకరు

అమరావతి,మహానాడు:
ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు.. పుదుచ్చేరి డీజీపీ శ్రీనివాస్ చిన్ననాటి స్నేహితులు.




అదొక్కటే కాదు. వీరిద్దరూ గుంటూరులోని కృష్ణానగర్ ప్రైమరీ స్కూల్, శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో చదువుకున్నారు. హెచ్‌సియులో పిజి పూర్తి చేశారు.

ఆ తర్వాత సివిల్స్ రాసి తిరుమల రావు ఏపీ, శ్రీనివాస్ జమ్మూ కాశ్మీర్ కేడర్‌కు వెళ్లారు. వీరిద్దరూ ఒకే సమయంలో రెండు రాష్ట్రాలకు డీజీపీలుగా ఎంపిక కావడంతో, వారి మిత్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అటు గుంటూరు బిడ్డలకు దక్కిన ఈ అపూర్వ గౌరవం చూసి, గుంటూరు వాసులు మురిసిపోతున్నారు. ఇద్దరు డీజీపీలను అందించిన శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ కూడా వీరిని చూసి గర్వపడుతోంది.

నిజంగా ఇది అద్భుతం. అపూర్వమే!

## రైతుబంధు సాయాన్ని ఆపడానికి వీల్లేదు

- రైతు ఋణమాఫీతో సంబంధం లేకుండా ? రైతు బంధు రైతులకు ఇవ్వాలి
- విద్యుత్ బిల్లుల మాఫీ అమలు కావడం లేదు
- లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నది
- రాష్ట్ర ప్రభుత్వానికి సోయి ఉందా లేదా?
- మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ కమీషన్ సమాచారం తీసుకోవాలి
- ఎన్.జి.టి ను విచారణకు పిలుస్తారా?
- పర్యావరణ అనుమతులు ఇచ్చిన వారిని విచారణకు పిలుస్తారా?
- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్, మహానాడు:
ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం అయింది. ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు సాయాన్ని ఆపడానికి వీలులేదు. రైతు భరోసా పేరుతో 15,000 ఇస్తామని మాట తప్పారు. రైతు భరోసాపై క్యాబినెట్ సబ్ కమిటీ ఎందుకు వేస్తున్నారు? క్యాబినెట్ సబ్ కమిటీ వెనుక వున్న మతలబు ఏంటి? రైతు ఋణమాఫీతో సంబంధం లేకుండా రైతు బంధు రైతులకు ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత ప్రభుత్వం. పింఛన్ల గురించి మిగతా..2లో

## ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రభుత్వం బాధ్యత

- ఈ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాం.
- తక్షణ కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం.
- డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం
- వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం.
- కాచి వడపోసిన నీటిని తాగాలని సూచిస్తున్నాం
- గౌరవ రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

జగ్గయ్యపేట,మహానాడు:
రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం, రాష్ట్ర



వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, కమిషనర్ డా.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, ఇతర అధికారులతో కలిసి జగ్గయ్యపేట ప్రాంతంలో పర్యటించారు. సామాజిక మిగతా..2లో



భోగాది వేంకట రాయుడు

## ఆ కూల్చివేతకు... ఈ కూల్చివేతకూ పోలికా...?

కృష్ణానది ఒడ్డున, తాడేపల్లిలో నీటిపారుదల శాఖకు చెందిన బోట్ యార్డులో... నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయం భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పొక్లైనర్లు, జేసీబీలతో కూల్చివేశారు. పునాదులు సైతం పెకలించి వేశారు.

కూటమి- ప్రభుత్వాధికారం చేపట్టిన మొదటి పక్షంలోనే.... నిర్మాణంలో ఉన్న వైసీపీ భవనాన్ని అధికారులు కూల్చివేశారు.

2019లో అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి కూడా అప్పటి "ప్రజా వేదిక "భవనం కూల్చివేతతో తన పాలనకు శ్రీకారం చుట్టారు. మిగతా..2లో



### ఒకే ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లో
## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు

- అన్ని నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్ నిర్మాణాలు
- పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాలు
- మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి
- సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

హైదరాబాద్, మహానాడు:
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయా లను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురు కుల పాఠశాలలను వేర్వేరు చోట్ల కాకుండా ఒకే ఇంటి గ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్లను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టింది.

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లను నిర్మించనున్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటేడ్



క్యాంపస్‌ల నిర్మాణాలు చేపట్టనున్నారు. దశల వారీగా అన్ని నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్ లను నిర్మిస్తారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల మిగతా..2లో

జులై ఒకటో తేదీన
### ఇంటి వద్దకే..
రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత



3లో

### జనసేనాధిపతి దళంలో జనంమెచ్చిన కలెక్టర్




4లో

### త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం



5లో

### త్వరలో పొలిటికల్ స్కూల్ ఓపెన్ చేస్తున్నా..



3లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 24, జూన్ 2024



# ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రభుత్వం బాధ్యత

(మొదటిపేజీ తరువాయి..)

ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులకు భరోసా కల్పించారు. తాగునీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ... ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రజా ప్రభుత్వం బాధ్యత. అందుకే ప్రజాప్రతినిధులు, అధికారులు అందరం అప్రమత్తంగా ఉన్నాం. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం.

ఉప ముఖ్యమంత్రి డయేరియాపై ఇప్పటికే విస్తృతస్థాయి సమీక్ష నిర్వహించారు. తక్షణ కార్యాచరణకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నాం. దీర్ఘకాలిక ప్రణాళిక పైనా దృష్టిసారించడం జరుగుతోంది.

వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 23 గ్రామాల్లో 168 డయేరియా కేసులు నమోదయ్యాయి. కాకినాడ, గుంటూరుతో పాటు ఎన్‌టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేటలో కేసులు నమోదయ్యాయి.

జగ్గయ్యపేటలో ఇప్పటివరకు 58 కేసులు నమోదయ్యాయి. 14 మంది డిశ్చార్జ్ కాగా మిగిలిన వారికి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

డయేరియా బాధితులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడం జరుగుతోంది. ప్రధానంగా కేసుల నమోదుకు కలుషిత నీరు కారణంగా కనిపిస్తోంది. డిస్ట్రిబ్యూటరీ ఛానళ్లు శుభ్రం చేయకపోవడం, పైపులైన్ల లీకేజీలు వల్ల డ్రెయినేజీ వాటర్ కలవడం, 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వల్ల సరిగా పనులు జరక్కపోవడం తదితరాల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఏళ్లుగా సరైన నిర్వహణం లేకపోవడం ప్రభావం ఈ రూపంలో కనిపిస్తోంది.

ఏఎన్ఎం, ఆశాలతో డయేరియాపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు వ్యక్తిగతంగా, పరిసరాల పరిశుభ్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. ప్రజలు బాగా మరిగించి వడపోసిన నీటిని తాగాలి.

ప్రతి బుధవారం నీటి వనరుల వద్ద బయలాజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నాం. 30 వేలకుపైగా నీటి వనరుల వద్ద నమూనాలను పరీక్షించగా 217 వనరులకు సంబంధించి కొద్దిమేర కలుషితం అయినట్లు గుర్తించాం.

ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక విధి. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు అందరం కలిసి పనిచేస్తున్నాం. అప్రమత్తంగా ఉంటూ సరైన పర్యవేక్షణ, ప్రణాళికతో ముందడుగు వేస్తున్నాం.

# ఆ కూల్చివేతకు... ఈ కూల్చివేతకూ పోలికా...?

(మొదటిపేజీ తరువాయి..)

ఇప్పుడు, ఈ వైసీపీ భవనం కూల్చివేత తో "వైసీపీ పేటీఎం" బ్యాచ్ సభ్యుడు అనే ఆరోపణలు విస్తృతం గా ఎదుర్కొంటున్న కే.నాగేశ్వర్ అనే వృత్తి విశ్లేషకుని తో సహా పలువురు "ఉత్తుత్తి "విశ్లేషకులు పోల్చుతున్నారు. అప్పుడు ఆ కూల్చివేతతో జగన్ పాలన మొదలైతేబీ ఇప్పుడు ఈ కూల్చివేతతో చంద్రబాబు పాలన మొదలైంది అంటూ ఈ పేటిఎం విశ్లేషకులు ముక్తాయిస్తున్నారు.

పేటీఎం న్యాయం చేయాలి కదా!

కానీ, ఆ కూల్చివేతకు, ఈ కూల్చివేతకు మధ్య అసలు పోలికే లేదు.

'ప్రజావేదిక' ప్రైవేట్ ఆస్తి కాదు. ప్రభుత్వ ఆస్తి. ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగం లో ఉన్న భవనం. ప్రభుత్వ భవనాన్ని ప్రభుత్వమే కూల్చేసుకోవడం అంటే, తన కంటిని తానే పొడుచుకోవడం తో సమానం అంటారు, (నాన్ - పేటీఎం )విశ్లేషకులు.

తాడేపల్లి లోని వైసీపీ కేంద్ర కార్యాలయ రాజ ప్రాసాదం



నిర్మిస్తున్న భూమి వైసీపీ ది కాదు. ఇరిగేషన్ శాఖది. వైసీపీ కి ప్రభుత్వం చేత కేటాయింప చేశారు. దీనికి ఏ రకమైన నిర్మాణ అనుమతులు లేవు అని చెబుతున్నారు. పై పెచ్చు అమరావతి సీడ్ కాపిటల్ రోడ్ కు అడ్డంగా కడుతున్నారు. ఇక, అమరావతి అనేది ఉండదు కదా, సీడ్ కాపిటల్ రోడ్ తో పనేంటి అన్నట్టుగా.

ఎందుకు ఇలా, ఏ అనుమతి లేకుండా ఎందుకు కడుతున్నారు అని తాడేపల్లి మునిసిపల్ అధికారులు నోటీస్ జారీ చేస్తే, వైసీపీ బాధ్యులు ఎవరూ సమాధానం ఇవ్వలేదని సచివాలయ వర్గాలు అంటున్నాయి.

ఆ మాటకొస్తే, పార్టీ ప్యాలెస్ లు కట్టే 26 జిల్లాల్లో....ఒక్క ఒంగోలు మినహా మిగిలిన 25 జిల్లాల్లోని రాజప్రాసాదాల నిర్మాణాలకూ ఎటువంటి అనుమతులూ లేవని అంటున్నారు.

వైసీపీ ప్రదర్శించే ఈ ధోరణి అర్థం చేసుకోతగినదే.

ప్రభుత్వం, అధికార యంత్రాంగం, రాష్ట్రం, రాష్ట్రం లోని వనరులు.... సమస్తం తమవే అయినప్పుడు, ఇక ప్రత్యేకం గా ఎవరి దగ్గరి నుంచో అనుమతి లాటిది తీసుకోవడం ఎందుకు, ఎందెందు చూసినా.... అందందు తామే గదా అని వారు అనుకొని ఉండవచ్చు. అచ్చం జగన్ లాగే ఆలోచించి ఉండవచ్చు.

కానీ, ప్రకృతి అని ఒకటి ఉంటుంది కదా! దాని స్క్రిప్ట్ దానికి ఉంటుంది. మన స్క్రిప్ట్ ను అది పట్టించుకోదు.

దాని స్క్రిప్ట్ ప్రకారం, జగన్ కు శాసనసభలో 11 స్థానాలే లభించాయి.

దాంతో, అధికార లక్ష్మి చేజారింది.

ఇక, ప్రతి దానికీ ' రూల్ అఫ్ లా ' పాటించాల్సిన దుస్థితి వైసీపీకి ఎదురైంది. ఏది చేయాలన్నా.... నియమ నిబంధనలను పాటించాల్సిన దరిద్రం చుట్టుకుంది. ప్రత్యర్థులను నోరారా తిట్టడానికి లేదు. ప్రత్యర్థులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసు పెట్టడానికి లేదు. నిన్నటి దాకా, కాళ్ళు పిసుకుతూ వీపులు గోకుతూ వినయం ప్రదర్శించిన అధికారులపై కళ్లెర్ర చేయడానికి లేదు.

తమ మీద, ప్రకృతి ఇంతలా ప్రకోపిస్తుందని ఊహించని వైసీపీయులు ఏ భవన నిర్మాణానికి అనుమతులు తీసుకోవడం అవసరం అని భావించి ఉండరు.

అందుకే, తాడేపల్లి లో అడ్డగోలు గా తమ కార్యాలయం నిర్మించ తలపెట్టి ఉంటారు.

ఏ అనుమతులూ లేనందున అధికారులు కూల్చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అధికారికంగా ఐదేళ్లు నివసించిన భవనం, ప్రభుత్వానిది కాదు. ప్రైవేట్ భవనం.

అయితే, అది నిబంధనలకు, అనుమతులకు అనుగుణం గా నిర్మించారా.... లేదా అని సీ ఆర్ డీ ఏ అధికారులు పరిశీలించేందుకు సమాయత్తం అవుతున్నట్టు వినికిడి.

అలాగే, జిల్లా కేంద్రాలలో కూడా మునిసిపల్ అధికారులు నిద్ర లేచారు. జిల్లా కేంద్రాలలో, తమవి కాని భూములలో వైసీపీ నేతలు నిర్మింప చేస్తున్న రాజ ప్రాసాదాల పై దృష్టి సారిస్తున్నారు.

ఈ అక్రమ, ఆరాచక కట్టడాల కూల్చివేత పై, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. రాష్ట్రం లో రూల్ అఫ్ లేకుండా పోయిందని, ఒక నియంత, తన కక్ష సాధింపు ను మరో స్థాయికి తీసుకెళ్ళారని, రక్తం ఏరులై పారుతున్నదని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కూల్చివేత ద్వారా వచ్చే ఐదేళ్ళల్లో తన పాలన ఎలా ఉండబోతుందో చంద్రబాబు రుచి చూపించబోతున్నారని జగన్ అన్నారు.

మరి,26 జిల్లాల్లోను నిర్మితమవుతున్న రాజ ప్రాసాదాల్లాంటి వైసీపీ కార్యాలయాలు తగిన అనుమతుల తోనే నిర్మిస్తున్నారా... లేదా అని ఇప్పుడే నిద్రలేచిన అధికార యంత్రాంగం చూడడం పూర్తయిన తరువాత, జగన్ ఇంకెంతగా ఆవేదన చెందుతారో, ఆగ్రహం వ్యక్తం చేస్తారో చూడాలి.









# రేవంత్‌కు ఉపాధ్యాయ సంఘాల కృతజ్ఞతలు

◆ అప్‌గ్రేడేషన్ సమస్యను పరిష్కరించిన రేవంత్

హైదరాబాద్: సుదీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న తమ అప్‌గ్రేడేషన్ సమస్యను పరిష్కరించినందుకు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తెలం గాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. మీ మేలు జన్మలో మరిచిపోమని చెప్పారు. తమకు పదోన్నతులు కల్పించిన సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్‌కు కాంగ్రెస్ మరో షాక్

(మొదటిపేజీ తరువాయి..)

తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్‌లోనే చేరినట్లు సంజయ్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకర్షించాయన్నారు.

అటు సీఎం రేవంత్‌రెడ్డి సైతం.. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరాలన్న ఎమ్మెల్యే సంజయ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు ఇక భవిష్యత్తు లేదని, కారు షెడ్డుకుపోయిందని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో వచ్చిన సంజయ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు.



## ఒకే ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లో

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు

(మొదటిపేజీ తరువాయి..)

నిర్మాణానికి ఆర్కిటెక్చర్స్ రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యా బోధనకు వీలుగా తరగతి గదులతో పాటు, విద్యార్థులకు అన్ని వసతులుండేలా అధునాతన భవనాలు నిర్మించాలని సూచించారు. అందుబాటులో ఉన్న స్థలాలకు అనుగుణంగా నమూనాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు ధీటుగా ఈ భవనాలు నిర్మించాలని ఆదేశించారు.

దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురుకులాల సముదాయం ఏర్పాటు చేయనున్నారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో విద్యార్థుల ప్రతిభా పాఠవాలతో పాటు పోటీ తత్వం పెరుగుతుందని, కుల, మత వివక్ష తొలిగిపోతుందని ప్రభుత్వం సంకల్పించింది. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని భావిస్తోంది.

# రైతుబంధు సాయాన్ని ఆపడానికి వీల్లేదు

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపడం లేదు. విద్యుత్ బిల్లుల మాఫీ రాష్ట్రంలో అమలు కావడం లేదు. కేబినెట్ సబ్ కమిటీ రైతులను మోసం




చేయడానికి వేసిన కమిటీ. యాసంగిలో రైతులకు ఏ విధంగా రైతుబంధు ఇచ్చారో ఇప్పుడు అట్లాగే ఇవ్వండి. బిఆర్ఎస్ హయాంలో జూన్ నెలాఖరు లోగా రైతుల ఖాతాల్లో రైతుబంధు వచ్చేది. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నది. పురుషులు,మహిళలు అన్న తేడా లేకుండా రాష్ట్రంలో దాడులు జరుగుతున్నాయి. వీధి కుక్కలు సైతం

మహిళలపై దాడులు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి సోయి ఉందా లేదా అనేది అర్థం కావడం లేదు. రాష్ట్రంలో ఏ జిల్లాలోను శాంతిభద్రతలు బాగలేదు.

ప్రభుత్వం లీకేజీలు తప్ప ఒక్క హామీ నెరవేర్చలేదు. రాష్ట్రంలో ఇసుక మాఫీయా నదులను తోడేస్తున్నారు. రాష్ట్రంలో దారిదోపిడీ లాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టాలి.

విద్యుత్ కమీషన్ నుండి నాకు లెటర్ వచ్చింది. లేఖ ఇచ్చిన వారం రోజుల్లో కమీషన్‌కు వాంగ్మూలం ఇచ్చిన వారిపై మీ అభిప్రాయం చెప్పాలని లెటర్ పంపించారు. విద్యుత్ కమీషన్ కు నాకున్న సమాచారాన్ని ఇస్తాను. కమీషన్ కు వాంగ్మూలం ఇచ్చిన వారి తప్పులను బయట పెడతా. అందరినీ విచారిస్తేనే కమీషన్‌కు సమగ్ర సమాచారం వస్తుంది.

ఛత్తీస్ ఘడ్ మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్,విద్యుత్ అధికారుల నుండి కమీషన్ సమాచారం తీసుకోవాలి. ఈఆర్సీపై ఎన్.జి.టి స్టే ఇచ్చింది. ఎన్.జి.టి ను విచారణకు పిలుస్తారా? పర్యావరణ అనుమతులు ఇచ్చిన వారిని విచారణకు పిలుస్తారా? అందరిని విచారణకు పిలువకపోతే సమగ్ర విచారణ కిందకు రాదు. కమీషన్ చైర్మన్ నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడిన తర్వాత ఆరు వేల కోట్ల నష్టం జరిగినట్లు సమాచారాన్ని ప్రజలకు తెలిపారు. సమాచారాన్ని తెలిపిన వారిని కమీషన్ చైర్మన్ విచారణకు పిలవాలి.

కమీషన్ ఏర్పాటు చేసి లీకులు ఇస్తే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే. మేము లేవనెత్తిన అంశాలపై కమిషన్ విచారణ చేయాలి. లేకుంటే కమీషన్ చైర్మన్ బాధ్యతగా తప్పుకోవాలని కోరతా.

# సజ్జల నన్ను చంపేయమన్నాడు..!

(మొదటిపేజీ తరువాయి..)

గురి చేశారు. నా భార్య మెడలోని నల్లపూసల గొలుసు తీయించి పోలీసులు దారుణంగా వ్యవహరించారు"

" వైసీపీ పాలనలో నా ఇంటి చుట్టూ వందలాది మంది పోలీసులు మోహరించేవారు.. నేనేమైన్నా సంఘ విద్రోహ శక్తినా? హైదరాబాద్‌లో బంధువుల ఇళ్లకు వెళ్లి మరీ వారిని భయందోళనలకు గురి చేశారు. రాత్రి సమయంలోనూ పోలీసులు అక్కడే ఉండేవారు. నా ఇంటికి సీల్ వేసే అధికారం పోలీసులకు ఎక్కడిది?"

" నా కుటుంబాన్ని వేధించిన పోలీస్ అధికారులు రావి సురేశ్ రెడ్డి, భాస్కరరావులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నా ఫోన్ ట్యాప్ చేసి అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును కలిస్తే ,నిన్ను దేవుడు కూడా కాపాడలేడని బెదిరించారు "

"చంద్రబాబును కలిసిన తర్వాత పోలీసులు తన డ్రైవర్‌ను అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టారు. సూర్యనారాయణ దొరికాడా అంటూ పోలీసులకు సజ్జల రామకృష్ణ రెడ్డి ఫోన్ చేయడం డ్రైవర్ విన్నాడు"

పీఎస్సార్ ఆంజనేయులు నా ఫోన్లు ట్యాప్ చేయించారు

"సజ్జల ఆదేశాల మేరకు ఇంటలిజన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, ఏసుబాబు నన్ను పిలిచి సీపీఎస్ పోరాటం ఆపేయమని బెదిరించారు. 250 కోట్లు జీపీఎఫ్ ఖతా సొమ్ము దొంగిలించడం నేర నేరమని, ఆ విషయం నిర్మలాసీతారామన్ కూడా చెప్పిన విషయాన్ని గుర్తు చేశా. వాణిజ్యపన్నుల శాఖ వైసీపీ మద్దతుదారులయిన అధికారులు దోచుకున్నారు. నేను ఇవన్నీ గవర్నర్‌కు చెప్పానని సీతారాంజనేయులు నా రెండు ఫోన్లు ట్యాపింగ్ చేయించారు"

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
3
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 24, జూన్ 2024

# జులై ఒకటో తేదీన ఇంటి వద్దకే..

- సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ
- బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ
- జూలై ఒకటో తేదీ నుంచి ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు
- రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత

పెనుగొండ:

జులై ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా పెనుగొండ నియోజకవర్గానికి వచ్చిన సవితమ్మకు ప్రజలు ఘన స్వాగతం పలికారు ఆదివారం బెంగళూరు విమానాశ్రయం నుండి వయా సోమందేపల్లి, పెనుగొండ పట్టణము వరకు ప్రజలు మంత్రివర్యులకుఆడుగడు గునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 6 గంటల పాటు ర్యాలీ కొన సాగింది.

పెనుగొండ పట్టణం సమీపంలో వైశాలి అతిథిగృహము



నందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూఎన్డీఏ కూటమి వలన రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంటుందిరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధిపై నిరంతరం కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు

తెదేపా అధికారంతో చేనేతకు పూర్వ వైభవం తీసుకు రావడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏతో భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండ టంతో సీఎం చంద్రబాబు ఇందుకు కృషి చేస్తే చేనేత బతుకుల్లో అభివృద్ధి వెలుగులు విరజిల్లుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గతంలో తెదేపా అమలు. చేసిన సంక్షేమ, రాయితీ, అభివృద్ధి పథకాలు పారదర్శకంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నాకు ఇచ్చిన బీసీ సంక్షేమం, చేనేత జౌళిశాఖ మంత్రి పదవులు ఇచ్చారని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను అందజేయడానికి కృషి చేస్తానని తెలి పారు. ఈ నియోజకవర్గంలో ఇచ్చిన హామీలను కచ్చితంగా



నెరవేస్తానని తెలిపారు. ఇంతటి ప్రజాధరణ ఇచ్చిన ప్రజలకు నేను రుణపడి ఉంటానని తెలిపారు త్వరలో బిసి కమీషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించే దస్త్రంపై తొలి సంతకం చేయడం జరిగిందని ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకాలపై మొదటి,ద్వితీయ సంతకాలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేశారని,ఆయన అడుగు జాడల్లో వెనకబడిన తరగతుల్లోని నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఫైల్ పై తొలి సంతకం చేశానన్నారు.

అదే విధంగా 2014-19లో 2173 మందికి విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించిన ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగించ నున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 2014-19 లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్ ల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు.

ఈ ప్రభుత్వంలో చేనేత కళాకారులు,హస్త కళాకారులకు తగిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు రాష్ట్రంలో తనకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి ఏడు వేల రూపాయలు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం, ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# సమన్వయంతో డయేరియాను అదుపుచేద్దాం

- పారిశుధ్యం, డ్రెయినేజీలు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- వివిధ శాఖల అధికారులకు ఆదేశం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ:

జిల్లాలో డయేరియా కేసులు విజృంభిస్తుండటంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశించారు. వార్డుల వారీగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు ఇంటింటి సర్వే చేసి పరిస్థితిని పరిశీలించాలన్నారు.

తాగునీటి వనరులను బ్లీచింగ్ చేయటంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా డయేరియాను సమర్థవంతంగా అడ్డుకోవచ్చన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతపై ప్రజలకు, చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించడం, తాగునీటి పరీక్షలు చేయించడం ద్వారా తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంపీ డీవోలు,



మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు.

వర్షపు నీరు నిలవకుండా చూడాలని, డ్రెయినేజీ వ్యవస్థలు మెరుగుపరచాలని ఆదేశించారు. కలుషిత ఆహారం ముప్పు పైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే వారికి సరైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# త్వరలో పొలిటికల్ స్కూల్ ఓపెన్ చేస్తున్నా..

- వేరే రాష్ట్రాల వారు సర్వేలు అడుగుతున్నారు
- అమెరికాలో సర్వే చేయమని సంస్థలు కోరుతున్నాయి
- దీక్ష మీడియా కోసమే గుంటూరు, కృష్ణాజిల్లా వచ్చా
- కేకే సర్వీసెస్ సీఈవో కిరణ్ కొండేటి

తాడేపల్లి:

2024 ఎన్నికల్లో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి బొటా బొటిగా గెలుస్తుందని..మెజారిటీ సర్వేలు వెల్లడించగా.. కూటమికి 160 కి పైగా వస్తాయని చెప్పి సంచలనం సృష్టించిన... కేకే సర్వే సీఈవో కిరణ్ కొండేటిని దీక్ష మీడియా ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శ్రీ ఫార్ట్యూన్ గ్రాండ్‌లో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి...దీక్ష మీడియా చైర్మన్,ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ జొన్న రాజేష్ అధ్యక్షత వహించారు. దీక్షా మీడియా ఆధ్వర్యంలోనే గుంటూరు కృష్ణాజిల్లాలలో ఇంటరాక్టీవ్ సెక్షన్స్ జరగాలని కేకే పట్టు పట్టడంతోనే మా సంస్థ ఏర్పాట్లు చేసిందని తెలియజేశారు.

కేకే సర్వే సంస్థ అధిపతి కిరణ్ కొండేటి మాట్లాడుతూ.. కేకే సర్వేని దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నామని.. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, సర్వేలు చేయమని సంప్రదిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహికులకు,రాజకీయాల ప్రవేశించాలను కుంటున్న యువత కోసం పొలిటికల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విజయవాడ, తాడేపల్లి లో తనకు ప్రజలను కలిసే అవకాశం కల్పించిన, దీక్ష మీడియాకు చైర్మన్ జొన్న రాజేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షులు కేశన శంకర్రావు, ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు కేకే ను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019 ఎన్నికలలో



కూడా వైసిపి పార్టీ 150 పైగా సీట్లు సాధిస్తుందని చెప్పిన ఏకైక సర్వే కేకే సర్వే అని కొనియాడారు. 2024 ఎన్నికలలో చేసినటు వంటి సర్వేలో జనసేన 21కి 21 గెలుస్తుంది అంటే ఎవరు నమ్మలేదని, అలాగే గెలిచిందని అదే సందర్భంలో వైసీపీ 14 సీట్లు లోపల పడిపోతుందని చెప్పడం జరిగిందని మొదట్లో దీన్ని ఎవరు నమ్మలేదని..... ఎన్నికల ఫలితాల అనంతరం వచ్చిన రిజల్ట్స్ చూసి అందరికీ మతి పోయిందని అన్నారు. జాతీయ స్థాయిలో ఎదిగి తెలుగు రాష్ట్రాలకు మంచి పేరు తీసుకురావాలని జనార్ధన్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల అధ్యక్షుడు సామల నాగేశ్వరరావు,తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు అంబటి తిరుపతిరావు, యర్రబాలెం గ్రామ అధ్యక్షుడు లేళ్ల సాయి నందన్, ఇప్పటం గ్రామ అధ్యక్షుడు నరసింహ, భారీ సంఖ్యలోకేకే అభిమానులు, వివిధ పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.





## అప్పటి నుంచే అన్నయ్య అభిమానిని

### చిరంజీవితో బండి సంజయ్ భేటీ

హైదరాబాద్, మహానాడు:

తాను విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే మెగాస్టార్ చిరంజీవి అభిమానినని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ఇవాళ చిరంజీవిని కలిశారు.'నా మంచి కోరుకునే అన్నయ్య మెగాస్టార్ చిరంజీవిని కలవడం ఆనందంగా ఉంది' అని ఆయన ట్విటర్లో ఫొటోలు షేర్ చేశారు.

# మీరు కట్టుకున్నవి గుడిసెలా? రేకుల షెడ్లా?

- చంద్రబాబు ఇచ్చిన జీవో ప్రకారమే పార్టీ కార్యాలయాలకు స్థలాలు కేటాయింపు?
- పార్టీ కార్యాలయాల పేరిట వందలకోట్ల రూపాయల స్థలాలను టీడీపీ తీసుకోలేదా?
- జూబ్లీ హిల్స్‌లో పార్టీపేరిట ఉన్న స్థలం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌కు అప్పుడు ఎలా మారింది?
- 33 ఏళ్లకు బదులు కొన్ని టీడీపీ కార్యాలయాలను 99 ఏళ్లకు కూడా చంద్రబాబు ఇచ్చుకోలేదా?
- చంద్రబాబు ఇచ్చిన జీవో ప్రకారమే వైయస్సార్‌సీపీ కార్యాలయాలకు స్థలాలు కేటాయిస్తే వాటిని కూల్చేస్తారా?
- మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు ధ్వజం

తాడేపల్లి:

తాము రాజకోటలు కట్టుకున్నామని, జగన్ మోహన్ రెడ్డి కి ప్యాలెస్ ల పిచ్చి పట్టిందంటూ టీడీపీ విమర్శలపై సుధాకర్ బాబు కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ లో కట్టిన ఎన్టీఆర్ ట్రస్టు ప్యాలెస్సా? లేక గుడిసె నా? అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారమే తమ పార్టీ కార్యాలయాలకు స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసి, అన్ని అనుమతులతో నిర్మాణాలు చేస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు.

ఎక్కడా అక్రమ నిర్మాణాలు చేయలేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ కట్టినవి ప్యాలెస్‌లు అయితే, టీడీపీ కట్టినవి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ తన కార్యాలయాలుగా నిర్మించిన భారీ భవనాల చిత్రాలను ఆయన విడుదలచేశారు. టీడీపీ హయాంలో ఆపార్టీ ఆఫీసులకోసం చేసిన భూ కేటాయింపులు, వాటికి సంబంధించిన జీవోల కాపీలను పత్రికా సమావేశంలో చూపించిన సుధాకర్ బాబు వాటిని మీడియాకు విడుదలచేశారు.

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్ పేరుతో ప్రస్తుతం ఉన్న భవనం.. గతంలో అది హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉండేదన్నారు. ఆ స్థలాన్ని మున్సిపాలిటీ నుంచి షేక్ పేట ఎమ్మార్వోకు బదలాయించారని, 1997 ఏప్రిల్ 30న డి. శ్రీనివాస్ అనే పేరుతో ఆ స్థలాన్ని ఎన్టీఆర్ ట్రస్టు భవనానికి కేటాయించారని తెలిపారు. శిక్షణా తరగతుల పేరిట పేద విద్యార్థులకు చదువు బాగా నేర్పించడానికి ఉపయోగిస్తామని ప్రభుత్వానికి దరఖాస్తు చేసి ఆ తర్వాత ఎన్టీఆర్ ట్రస్టుకు బదలాయించారన్నారు.



ప్రస్తుతం ఈ ఆస్తి విలువ హైదరాబాద్ మార్కెట్ విలువ ప్రకారం రూ.1000 కోట్లుపైపనే ఉంటుందన్నారు. నారా చంద్రబాబునాయుడు 2014 నుంచి 2019 వరకు పాలించే సమయంలో రాజకీయ పార్టీలకు భూములు కేటాయించడం కోసం 2016 జూలై 21న టీడీపీ ప్రభుత్వం జీవో జారీ చేసిన మాట నిజమా? కాదా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జీవో కాపీని సుధాకర్ బాబు మీడియాకు చూపారు.

టీడీపీ తమ పార్టీ కార్యాలయాలకు కేటాయించిన టీడీపీ కేటాయించిన భూముల విలువ రూ.2 వేల కోట్లు పైనే ఉంటుందన్నారు. మంగళగిరిలో హైవే పక్కన ఉన్న టీడీపీ కేంద్ర కార్యాలయం భూమి విలువే రూ.75 కోట్లు ప్రస్తుతం విలువ ఉందని సుధాకర్ బాబు అన్నారు. విజయవాడలో 95 సెంట్ల భూమి విలువ రూ.40 కోట్లు, చిలకలూరిపేటలో 20 సెంట్ల విలువ రూ.5 కోట్లు, శ్రీకాకుళంలో 2 ఎకరాల భూమి విలువ రూ.25 కోట్లు, విజయనగరంలో ఒక ఎకరం భూమి విలువ రూ.15 కోట్లు, టెక్కలిలో 30 సెంట్ల భూమి విలువ రూ.2 కోట్లు, కాకినాడలో 2 వేల గజాల భూమి విలువ రూ.10 కోట్లు, గుంటూరులో 1000 గజాల భూమి విలువ రూ.5 కోట్లు, హైదరాబాద్ లో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ విలువే రూ.1000 కోట్లు ఉంటుందని, ఇవన్నీ కాకి లెక్కలు కాదన్నారు. ఇప్పుడు వీటి విలువ ఇంకా పెరిగిందన్నారు.

గుంటూరు, శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, నెల్లూరు ప్రాంతాల్లో టీడీపీ నిర్మించిన భవనాల ఫొటోలను ఈ సందర్భంగా సుధాకర్ బాబు మీడియాకు చూపారు. పార్టీ కార్యాలయాలను బుల్డోజర్లతో కూల్చేసే రాజకీయాలు రాష్ట్రంలో కుదరవని, ప్రజలు తెలివైన వారని చెప్పారు. ఈ దుశ్చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు.

రూ.4 వేలు పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు భరోసా, పోలవరం నిర్మాణం లాంటివి అమలు చేసే సమయం వచ్చిందని, కానీ ఇలా కూల్చివేత ధోరణులు, మాటల దాడులు, చేతల దాడులు, హత్యలు చేయడానికా మీకు అధికారం వచ్చింది? అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి తాత్కాలికంగా ఓడిపోయి ఉండొచ్చని, కానీ 40 శాతం ప్రజలు తమ పార్టీకి ఓట్లు వేశారన్న సంగతి మర్చిపోకూడదన్నారు.

2014 నుంచి 2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం టీడీపీ కార్యాలయాలకు ఎలా స్థలాలు కేటాయించారో సుధాకర్ బాబు జీవోలతో సహా వివరించారు. ముఖ్యాంశాలు ఇవీ..

మంగళగిరిలో సర్వే నంబర్ 392/1, 392/3, 392/4, 392/8, 392/9, 392/10, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, జీవో నంబర్ 228, 22వ తేదీ 6వ నెల 2017, కేటాయించిన భూమి 3.65 ఎకరాలు.

33 సంవత్సరాలు మాత్రమే లీజుకు ఉండాల్సిన భూములను మంగళగిరిలో కేటాయించుకున్న భూమిని మాత్రం 99 సంవత్సరాల పాటు రూ.1000 చొప్పున లీజుకు ఇచ్చుకున్న మాట వాస్తవమా? కాదా? ఆ జీవో నంబర్ 575. మరి ఇది తాటాకుల పందిరా?

వైయస్సార్ కడప జిల్లాలో సర్వే నంబర్ 295/1అ, 1ఆలో, కడప మండలం, నాగార్జున పల్లి గ్రామంలో జీవో నంబర్ 279, 20-07-2015తేదీన 33 ఏళ్లకు రూ.1000 చొప్పున తీసుకున్నారు.

తాడేపల్లిలో తమ పార్టీ ఆఫీసు కోసం పెట్టుకున్న దర ఖాస్తులో కూడా చంద్రబాబు నాయుడు 2016లో ఇచ్చిన జీవో ప్రకారమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడి గారు. ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన తర్వాతే ముందుకెళ్లాం.

శ్రీకాకుళంలో సర్వే నంబర్ 700/1, శ్రీకాకుళం గ్రామం, శ్రీకాకుళం మండలంలో 2 ఎకరాల భూమిని 99 ఏళ్లకు రూ.25 వేల చొప్పున లీజుకు తీసుకున్నారు.

విజయనగరంలో సర్వే నంబర్ 15/క, అయ్యన్న పేట గ్రామం, విజయనగరం మండలంలో, జీవో నంబర్ 195, తేదీ 23-04-2018న, 33 ఏళ్లకు రూ.1000 చొప్పున ఒక ఎకరం భూమిని తీసుకున్నారు.

గుంటూరులో పురుషోత్తపట్నం గ్రామం, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా, జీవో నంబర్ 197, తేదీ 23-04-2018న, 20 సెంట్ల భూమిని 33ఏళ్లకు రూ.1000 చొప్పున లీజుకు తీసుకున్నారు.

కృష్ణా జిల్లా, గుణదల గ్రామం, విజయవాడ అర్బన్ మండలంలో, జీవో నంబర్ 513, తేదీ 11-10-2018న, 95 సెంట్లు, 33 ఏళ్లకు, రూ.1000 చొప్పున లీజుకు తీసుకున్నారు.

ప్రకాశం జిల్లాలో సర్వే నంబర్ 68/8, పెళ్లూరు గ్రామం, ఒంగోలు మండలంలో, జీవో నంబర్ 514, తేదీ 11-10-2018న, 33 ఏళ్లకు 1.96 ఎకరాల భూమిని రూ.1000 చొప్పున లీజుకు తీసుకున్నారు.

వైయస్సార్ కడప జిల్లాలో సర్వే నంబర్ 37/4, అక్కాయపల్లి గ్రామం, కడప మండలంలో, జీవో నంబర్ 56, తేదీ 24-01-2019న, రెండు ఎకరాల భూమిని 33 ఏళ్ల పాటు రూ.1000 చొప్పున లీజుకు తీసుకున్నారు.

చిత్తూరులో సర్వే నంబర్ 1/1బీ3, గుండ్లాపల్లి గ్రామం, చిత్తూరు మండలంలో, జీవో నంబర్ 59, తేదీ 24-01-2019న, 1.20 ఎకరాల భూమిని 33 ఏళ్ల పాటు ఏడాదికి రూ.1000 చొప్పున లీజుకు తీసుకున్నారు.

శ్రీకాకుళంలో సర్వే నంబర్ 106/3, కొత్తపేట గ్రామం, కొత్త అంబల్లపల్లి మండలం, జీవో నంబర్ 63, తేదీ 24-01-2019న, 30 సెంట్ల భూమిని 33 ఏళ్లకు తీసుకున్నారు." అని సుధాకర్ బాబు వివరించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 24, జూన్ 2024

# మాయావతికి రాజకీయవారసుడొచ్చేశాడు

- మేనల్లుడే మాయావతి వారసుడు
- రాజకీయ వారసుడిని ప్రకటించిన మాయావతి

**లఖ్‌నవూ,**


బీఎస్పీ అధినేత్రి, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి తన రాజకీయ వారసుడిని మరోసారి ప్రక టించారు. పార్టీ బాధ్యత లను తన మేనల్లుడైన ఆకాశ్ ఆనంద్‌కు తిరిగి అప్పగించారు. గతేడాది డిసెంబర్‌లోనే తన రాజకీయ వారసుడిగా ఆకాశ్ ఆనంద్‌ని ప్రకటించిన మాయావతి.. మే నెలలో సార్వత్రిక ఎన్నికల వేళ కేసు నమోదు కావడంతో ఆయ న్ను ఆ బాధ్యతల నుంచి తొలగించిన విషయం తెలిసిందే.

రాజకీయ పాలన దీక్ష వచ్చేవరకు ఆయన్ను తప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఆదివారం సమావేశమైన పార్టీ నేతలు ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీకి ఎదురైన ఘోర ఓటమిపై సమీక్షించారు. ఈ నేపథ్యంలో ఆకాశ్‌ను పదవి లోంచి తొలగించిన నెల రోజుల వ్యవధిలోనే తిరిగి నియమించడం గమనార్హం. ఆదివారం బీఎస్పీ ముఖ్య నేతలు లఖ్‌నవూలో సమావేశ మయ్యారు.



ఈ సమావేశంలో పార్టీ ఆఫీస్‌బేరర్లు, నేతలు పాల్గొనగా.. ఆకాశ్ ఆనంద్‌ను తన రాజకీయ వారసుడిగా, బీఎస్పీ జాతీయ సమన్వయకర్తగా నియమిస్తూ మాయావతి నిర్ణయించారని ఆ పార్టీ సీనియర్ నేత సర్వర్ మాలిక్ మీడియాకు వెల్లడించారు

ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతిగా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా). ఈ కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాసరావు, పొన్నం రవి పాల్గొన్నారు.





# దటీజ్ పవన్!

## పవన్ పెద్దమనసు

సాధారణంగా మంత్రులు ట్రాఫిక్ ఎక్కువగా ఉందని తెలిసినా సరే.. మొండిగా ఆ ట్రాఫిక్ మధ్యనే ప్రయాణి స్తుంటారు. పోలీసులు కూడా ట్రాఫిక్ నియంత్రణను గాలికొలిది, మంత్రుల కారుకు దారి క్లియర్ చేస్తుంటారు. ఇవన్నీ మనం కొన్ని దశాబ్దాలుగా చూస్తున్న దృశ్యాలే. మరి ఆయన ఒక రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి. తలచు ఒకుంటే ట్రాఫిక్ క్లియర్ చేయడం పెద్ద సమస్య కాదు. ఆ విషయం ఆయనకూ తెలుసు. కానీ తాను వెళితే ట్రాఫిక్‌కు మరింత ఇబ్బంది పడుతుందని తెలిసి పెద్దమనసు ప్రదర్శించారు. ఆయనే పవన్ కల్యాణ్.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్లిక్ అనిపించిన అందమైన ఫోటో ఇది.

మంగళగిరిలో నివాసానికి బయలుదేరాలనుకొంటే – ట్రాఫిక్ చిక్కులు ఏర్పడ్డాయి. వాహనాన్ని రోడ్డు పక్క నిలిపివేసి, సేద తీరిన క్షణంలో సతీమణి అనా కొణిదెల, పిల్లలు అకీరా నందన్, ఆద్యలతో తీసుకున్న ఫోటో ఇది.

# జనసేనాధిపతి దళంలో జనంమెచ్చిన కలెక్టర్

- పవన్ పేషీలో ఐఏఎస్ కృష్ణతేజ
- కేరళ మనసు గెలిచిన యువ అధికారి
- జనపక్షపాతికి జనసేనాని పవన్ పెద్దపీట
- ఏపీకి డెప్యుటేషన్‌పై రానున్న కృష్ణతేజ
- సీఎం చంద్రబాబు అంగీకారం
- ఆర్యవైశ్య ముద్దుబిడ్డకు పవన్ అందలం

**అమరావతి, మహానాడు:**

ఇటీవలి కాలంలో జనసేన దళపతి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయాలు అనూహ్యంగా–అద్భుతంగా కనిపిస్తు న్నాయి. సీట్ల సర్దుబాటు నుంచి శాఖాపరమైన నిర్ణయాల వరకూ ప్రత్యేక పంథా అనుసరిస్తున్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు. ఎక్కడా తగ్గాలో తెలిసిన వాడే మొనగాడన్న తన సినిమా డైలాగునే నిజం చేస్తున్నారు. తానొక సినిమా స్టార్ అన్న విషయం మర్చిపోయి.. అధికారుల వద్ద తెలియని విషయాలు తెలుసుకుంటున్నారు. అందుకు ఏమాత్రం అహం ప్రదర్శిం చడం లేదు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం ప్రదర్శిస్తున్నారు.

ఇప్పుడూ అంతే. తన అద్భుత పనితీరుతో, కేరళీయుల హృదయాలు గెలుచుకున్న ఒక తెలుగు ఐఏఎస్‌ను తన పేషీలో తీసుకుంటున్నారు. మానవతా విలువలు చాటే పవన్.. మరో మానవతావాదిని తన టీమ్‌లో తీసుకుని ఆంధ్రా అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఆ ఐఏఎస్ పేరే కృష్ణతేజ. గూగూల్.. యూట్యూబ్ వాడేవారికి ఇది పరిచయం అవసరం లేని పేరు!

ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో ఓ డైలాగ్ ఉంటుంది. యుద్ధాన్ని వెతుక్కుంటూ ఆయుధాలు వాటంతట అవే వస్తాయని. అలా ఓ ఆయుధం యుద్ధాన్ని వెతుక్కుంటూ కేరళ నుంచి ఏపీకి వస్తున్నట్లు సమాచారం. ఆయన పేరే మైలవరపు కృష్ణతేజ. కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారి. తెలుగు వ్యక్తి. ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ జిల్లా కలెక్టర్. పవన్ కళ్యాణ్ ఏరికోరి కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారిని తన పేషీలోకి తెచ్చుకోవాలను కోవడం ఆసక్తికరం.

పవన్ కళ్యాణ్ దృష్టిని అంతలా ఆకర్షించేలా కృష్ణతేజ, తన ఏడేళ్ల కెరీర్‌లో ఎన్ని ఘనతలు సాధించారో తెలుసుకోవటం చాలా అవసరం. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కృష్ణతేజ, 2014 సివిల్స్ పరీక్షలో 66 ర్యాంకు సాధించి విజేతగా నిలిచారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న తర్వాత 2017లో కేరళ క్యాడర్ లో అలెప్పీ జిల్లా సబ్ కలెక్టర్ గా నియమితులైన కృష్ణతేజ, చాలా తక్కువ సర్వీస్‌లోనే దేశవ్యాప్తంగా పేరు సంపా దించారు. ఆయన కెరీర్‌లో అద్భుతమైన పేరు సంపాదించి పెట్టిన, పవన్‌కళ్యాణ్ లాంటి నాయకులను అంతలా ఆకర్షించిన ఘటనలు ఏంటో చూద్దాం.

### ఆపరేషన్ కుట్టునాడు

2018లో వచ్చిన కేరళ వరదలు ఆ రాష్ట్రాన్ని అతలా కుతలం చేశాయి. ఆ వరదల ప్రభావం భయానకంగా పడిన జిల్లాల్లో అలెప్పీ ఒకటి. వరదల సమయంలో అలెప్పీ జిల్లాకు సబ్ కలెక్టర్ గా ఉన్న కృష్ణతేజకు పూర్తి స్థాయి అధికారిగా అదే ఫస్ట్ పోస్టింగ్. రైస్ బౌల్ ఆఫ్ కేరళగా పిలుచుకునే కుట్టునాడు ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాతయనే ముందస్తు సమాచారం సబ్ కలెక్టర్ గా ఉన్న కృష్ణతేజకు అందింది. అంతగా అనుభవం లేని ఆఫీసర్లు సాధారణంగా అలాంటి సందర్భాల్లో కలెక్టర్ పైనో, లేదా ఎమ్మెల్యేలు, మంత్రుల వంటి రాజకీయనాయకుల నిర్ణయాలపైనో ఆధారపడతారు.

కానీ కృష్ణతేజ ఆపరేషన్ కుట్టునాడు అనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న రెండున్నర లక్షల మంది ప్రజలను 48గంటల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. స్థానిక మత్స్యకారులు, బోటు యజమానులు అందరితోనూ హుటాహుటిన సమావేశమైన కృష్ణతేజ ఈ రెస్క్యూ ఆపరేషన్ ను ప్రారంభించారు. పై అధికారులకు ఏం జరిగిందో తెలిసే లోపే



స్థానిక యువతతో కలిసి 48గంటల్లో రెండున్నర లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కృష్ణతేజ అందరినీ ఆశ్చర్య పరిచారు.

ఆపరేషన్ కుట్టునాడు సూపర్ సక్సెస్. స్వయంగా రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న కృష్ణతేజ వరదల ప్రభావం లోతట్టు ప్రాంతాల ప్రజలపై పడకుండా తప్పించగలిగారు. ఇది ఓ ఐఏఎస్ అధికారిగా ఆయన సాధించిన మొదటి విజయం. దేశంలోనే అతి సమర్థవంతమైన రెస్క్యూ ఆపరేషన్స్‌లో ఒకటిగా ఆపరేషన్ కుట్టునాడు నిలిచింది.

### ఐయామ్ ఫర్ అలెప్పీ

ఆపరేషన్ కుట్టునాడు అనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి సక్సెస్ చేసి కృష్ణతేజ ఊరుకోలేదు. వరదల ప్రభావం తగ్గిన తర్వాత బాధితుల కోసం ఏమైనా చేయాలనే దిశగా ఆలోచనలను సాగించారు. ఓ ప్రభుత్వ అధికారిగా గవర్నమెంట్ నుంచి అందే సాయం కోసమే ఎదురుచూస్తూ కూర్చోకుండా 'ఐయామ్ ఫర్ అలెప్పీ' పేరుతో ఓ ఫేస్ బుక్ క్యాంపెయిన్ ను ప్రారంభించారు. ఇది ఎంతో మంది కేరళవాసులను ఆకర్షించింది.



అలెప్పీకి తమ వంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం ఇంటర్నెట్ లో వైరల్ గా మారటంతో వేరే రాష్ట్రాల నుంచి అలెప్పీ కోసం సాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈనాడు సంస్థల అధినేత దివంగత రామోజీరావు, తన పత్రిక ద్వారా విరాళాలను సేకరించి అలెప్పీలో ఇళ్లను నిర్మించి బాధితులకు అందించాలనే ప్రాజెక్టును చేపట్టారు.

ఆ బాధ్యతలను కృష్ణతేజకే రామోజీరావు అప్పగించారు. బాహుబలి టీమ్ ద్వారా రాజమౌళి, యాంకర్ సుమ ఇలా ఎంతోమంది అలెప్పీలో బాధితుల కోసం తరలివచ్చేలా కృష్ణతేజ మాట్లాడి ఒప్పించగలిగారు. పడవలు కోల్పోయిన వారికి జీవనోపాధి కోసం పడవలు, నిత్యావసర సరుకులు, స్కూళ్లను తిరిగి కట్టడం, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తిరిగి సొంత ఇంటిని కట్టించి ఇవ్వటం ఐయామ్ ఫర్ అలెప్పీ ఓ ఫేస్ బుక్ సాధించిన విప్లవం అంతా ఇంతా కాదు.

యునిసెఫ్ లాంటి సంస్థల దృష్టిని ఆకర్షించి వాళ్లే పేజ్ ను మెయింటైన్ చేశారంటే అర్థం చేసుకోవచ్చు కృష్ణతేజ ప్రణాళి కలు ఏ స్థాయిలో ఉంటాయో. వరదల కారణంగా నిలిచి పోయిన ప్రతిష్ఠాత్మక నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్‌ను తిరిగి ప్రారం భించేలా చేశారు.

2019లో కేరళవాసులు అక్కున చేర్చుకున్న అల్లు అర్జున్ ను, ఆ తర్వాత ఏడాది క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ను బోట్ రేస్‌కి అతిథులుగా పిలిచి పర్యాటకులను అలెప్పీ వైపు ఆకర్షిం చేలా కృష్ణతేజ చేయగలిగారు. ఇంత చేశారు కాబట్టే అలెప్పీ సబ్ కలెక్టర్ పొజిషన్ నుంచి బదిలీపై కృష్ణతేజ పర్యాటక శాఖకు వెళ్లిపోతున్నట్లు అలెప్పీ వాసులు తల్లడిల్లిపోయారు. అద్భుతమైన అధికారిని వదులుకోలేమంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.

### పర్యాటక శాఖలో విప్లవాత్మక మార్పులు

కేరళ అంటేనే పర్యాటకం. అలాంటి పర్యాటక శాఖకు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైన కృష్ణతేజ ఆ శాఖలోనూ తనదైన మార్క్ చూపించారు. మిషన్ ఫేస్ లిఫ్ట్ పేరుతో పర్యాటకులను ఆకర్షించేలా పాడుబడిపోయిన టూరిజం హొటళ్లను మోడ్రనైజ్ చేయించారు కృష్ణతేజ. KTDC ఆధ్వర్యంలోని రిసార్టులను అభివృద్ధి చేయటంతో పాటు మాయా పేరుతో ఓ చాట్ బోట్ చేయించి కేరళ టూరిజం కోసం వచ్చే పర్యాటకులను గైడ్ చేసేలా సాంకేతికతను రూపొందించటంలో కృష్ణతేజ సక్సెస్ అయ్యారు.

క్యారవాన్ కేరళ పేరుతో ఓ చిన్న క్యారవాన్‌ను అద్దె తీసుకుని కేరళలో నచ్చిన ప్రాంతానికి మీ కుటుంబంతో సహా తిరిగిరండి అంటూ ఆయన తీసుకువచ్చిన మరో ఆలోచన కేరళ టూరిజంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఇదే సమయంలో కరోనా విలయం కేరళను చుట్టేయటంతో ప్రజలకు మరింత సేవలను అందించేలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృష్ణతేజకు కేరళ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ గానూ నియమించింది.

అంతటి కల్లోల విపత్తులోనూ ప్రజలు ఆకలితో పస్తులు ఉండకుండా ప్రతీ ఇంటికి ఫుడ్ కిట్ ఇంకా నిత్యావసరాల కిట్ లను అందించేలా కృష్ణతేజ రూపొందించి రూట్ మ్యాప్ కేరళ మొత్తం ఆయన పనితీరును మరోసారి వార్తల్లో నిలిచేలా చేసింది. ఆ తర్వాత తనకు ఎంతగానో పేరు తెచ్చి పెట్టిన అలెప్పీ జిల్లాకే కలెక్టర్ గా నియమితులయ్యారు కృష్ణతేజ

అలెప్పీలో రిసార్టు మాఫియాను తరిమికొట్టి..

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 200 కోట్ల రూపాయల ఆస్తి...కళ్లు చెదిరిపోయే రీతిలో కట్టిన 54 విలాసవంతమైన విల్లాలు...అన్నీ అక్రమంగా సరస్సును చెరచి కట్టుకున్నవే. జేసీబీ ఇనుప హస్తాలతో ఒక్కో దెబ్బ వేస్తుంటే ఒక్కొక్కటిగా కుప్పకూలిపోయేలా చేశారు కృష్ణతేజ.

కేరళలోని అలెప్పీ జిల్లాలో ప్రవహిస్తున్న వెంబనాడ్ సరస్సు Kapico రిసార్టు పేరు తెలియని వాళ్లుండరు. అంత విలాస వంతమైన రిసార్టు అది. సామాన్యులకు అసలు నో ఎంట్రీ. ఒక్క



రాత్రి అక్కడ గడపాలంటే 55 వేల రూపాయలు. మూడెకరాల దీవిలో కట్టుకుంటామన్నారు. ఎలాగోలా అనుమతులు తెచ్చు కున్నారు. అడిగే వాడెవ్వడని దాన్ని పదెకరాలకు పొడుము కున్నారు. ఇదేంటని ప్రశ్నించిన అమాయక మత్స్యకారులను తొక్కి పడేశారు.

కానీ ఓ ఐదుగురు కుర్రాళ్లు మాత్రం తగ్గలేదు. కోర్టుల చుట్టూ తిరిగారు. వాళ్లకి మరింత మంది ప్రకృతి ప్రేమికులు తోడై న్యాయం స్థానం అనుమతులు తెచ్చుకున్నారు. సమస్యంతా ఇక్కడే వాటిని అమలు చేసే అధికారి ఎవ్వడని. కానీ ఈసారి అలెప్పీ కలెక్టర్‌గా అక్కడకు వచ్చింది 2018 వరదలు వచ్చినప్పుడు అదే అలెప్పీలో అణువణువూ తిరిగిన వ్యక్తి. చేతిలో సుప్రీంకోర్టు ఆర్డర్సు ఉంటే ఇంకెవ్వడికి భయపడాలి అన్నట్లు కృష్ణతేజ వ్యవహరించారు.

ఒక్క పైసా కూడా ప్రజల ఖర్చు లేకుండా మొత్తం ఓనర్ల తోనే డబ్బు కక్కించి 54 విల్లాలు కుప్పకూలేలా చేశారు కృష్ణ తేజ. అలెప్పీలో రిసార్టు మాఫియాను తరిమికొట్టారు. కొవిడ్ కారణంగా తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలకు సెలబ్రెటీల ద్వారా చదువుకు సాయం అందించి అక్కడి పిల్లలకు కలెక్టర్ మామన్‌గా పేరు తెచ్చుకున్నారు. ఎంత మంది చిన్నారులు కృష్ణతేజ బొమ్మలు గీసి ఆయనకే ప్రజెంట్ చేశారో లెక్కనే లేదు. అక్కడ పిల్లల దృష్టిలో ఆయన హీరో. ప్రజల దృష్టిలో సమర్థవంతమైన అధికారి.

ప్రస్తుతం కృష్ణతేజ త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా ఉన్నారు. వీఐపీ అంటూ ఓటర్ కు పట్టం కడుతూ ఇటీవలే ఆయన అక్కడ ఆర్వోగా నిర్వహించిన ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ప్రశం సలు అందుకున్నాయి. చిన్నారుల సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన కేంద్రం నుంచి బాలల హక్కుల పరిరక్షణ అవార్డు దక్కేలా చేసింది.

ఇవన్నీ గమనించిన పవన్ కళ్యాణ్ ఇలాంటి అధికారి తన పేషీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఆ ఇద్దరి మధ్య జరిగిన చర్చల్లో దీనిపై ఓ నిర్ణయానికి వచ్చారు. ముఖ్య మంత్రిని చంద్రబాబు నాయుడును సైతం పవన్ కళ్యాణ్, కృష్ణతేజ కలిశారు. కేంద్రానికి సమాచారం అందించటం ద్వారా డెప్యూటేషన్ పై ఏపీకి వచ్చి పవన్ కళ్యాణ్ పేషీలో కృష్ణతేజ బాధ్యతలు చేపట్టే అవకాశాలే కనిపిస్తున్నాయి.

నిఖార్సైన, నిజాయితీ, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న అధికారులు తన పేషీలో ఉంటే ప్రజలకు మరింత సమర్థ వంతంగా సేవలు అందించొచ్చనే పవన్ ఆశయానికి తోడుగా ఇప్పుడు కృష్ణతేజ లాంటి అధికారి తోడు అవ్వనున్నారని సచివాలయ వర్గాల కథనం. కృష్ణతేజ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ. విజయవాడలోని ప్రముఖ ఆడిటర్ సుబ్బరాయుడుగారి అల్లుడు.

- బ్రహ్మా

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 24, జూన్ 2024




కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రిగా నియమితులైన డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్.



గుంటూరు పార్లమెంటు సభ్యులు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా వద్దిరాజు



న్యూఢిల్లీ, మహానాడు:
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నియమించారు.

ఆయన ఇటీవలే పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆశీస్సులతో రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్ని కైన విజయం తెలిసిందే.బీసీ వర్గానికి చెందిన ఎంపీ రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ ఉప నేతగా నియమించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు,బీసీలతో పాటు అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు, కృతజ్ఞతలు తెలిపారు.

## జీరో ఫీజుతో రూపే క్రెడిట్ కార్డుల జారీ

ఎన్‌పీసీఐ సహకారంతో ఫెడరల్ బ్యాంక్ రూపే వేవ్ క్రెడిట్ కార్డ్‌ను ప్రారంభించింది. ఫెడ్ మొబైల్ అప్లికేషన్ ద్వారా సాధారణ రెండు క్లిక్‌లతో వేగవంతమైన




చెల్లింపు. ఎలాంటి రుసుము లేకుండా ఫ్రీగా క్రెడిట్ కార్డు జారీ. వేవ్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి చేసిన మొదటి ఐదు యూపీఐ లావాదేవీలపై 10 శాతం క్యాష్‌బ్యాక్. త్రైమాసిక రూ. 50,000 ఖర్చులపై 1000 బోనస్ రివార్డ్ పాయింట్లు. ఫెడరల్ బ్యాంక్ కస్టమర్‌లు యూపీఐ సౌలభ్యంతో సురక్షితమైన రూపే నెట్‌వర్క్ ప్రయోజనాలను అనుభవిస్తారు.

## ఆ నకిలీ డ్రగ్స్ పట్ల జాగ్రత్త

- 'ఒజెమ్‌పిక్' మౌంజారో ఫేక్ వెర్షన్లు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక




న్యూఢిల్లీ, మహానాడు:
టైప్–2 డయాబెటిస్ చికిత్సలో వినియోగించే డ్రగ్ 'ఒజెమ్‌పిక్' మౌంజారో, ఇతర జీఎల్‌పీ–1 ఔషధాల నకిలీ వెర్షన్ల విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా హెచ్చరికలు చేసింది. బరువు తగ్గించుకొనే మార్గంగా ఎక్కువగా ఉపయోగిస్తున్న ఈ ఔషధాల నకిలీ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఫేక్ వెర్షన్లు మార్కెట్లకు పోటెత్తుతున్నాయని పేర్కొన్నది. నకిలీ మందు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని హెచ్చరించింది.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన మంత్రి సీతక్క



హైదరాబాద్, మహానాడు:
భార్యను కోల్పోయిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మధ్యాహ్నం మంత్రి సీతక్క పరామర్శించారు. అల్వాల్‌లో ఉన్న ఎమ్మెల్యే సత్యం నివాసానికి చేరు కున్న సీతక్క..సత్యం సతీమణి రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. మంత్రి సీతక్కని చూసి రూపాదేవి తల్లి బోరున విలపించారు. తల్లిని కోల్పో యిన పిల్లలను సీతక్క ఓదార్చారు. సత్యం, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



గౌరవ సీఎం రేవంత్ రెడ్డిని వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్స్, మాల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ పట్నం సునీతా మహేందర్ రెడ్డి , రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి గారు ఆదివారం సాయంత్రం సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా సీఎంకు వారు పుష్పగుచ్ఛం అందించారు. భేటీలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు, మల్కాజిగిరి సమస్యలపై సీఎంతో నేతలు చర్చించారు.

# కలెక్టర్ బాధ్యతల నుంచి రిలీవ్ అయిన ఎస్.డిల్లీరావు

- జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్‌కు బాధ్యతల అప్పగింత
- విధుల నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసిన డిల్లీరావు



విజయవాడ, మహానాడు:
ఎన్‌టీఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా జి.సృజనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో కలెక్టర్ బాధ్యతలను జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్‌కు అప్పగించి రిలీవ్ అయినట్లు ఎస్.డిల్లీరావు తెలిపారు.

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా ఏర్ప డిన ఎన్‌టీఆర్ జిల్లాకు తొలి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి.. రెండేళ్లకు పైగా జిల్లాకు సేవలందించడంలో సహకరించిన జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు ఇతర అధికారులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డిల్లీరావు తెలిపారు. విధుల నిర్వహణ పరంగా ఈ రెండేళ్ల కాలం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని పేర్కొన్నారు.

### ప్రజా కలెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకొని..:

భౌగోళికంగా, సామాజికంగా, ఆర్థికంగా కీలక ప్రాంతమైన ఎన్‌టీఆర్ జిల్లాకు తొలి కలెక్టర్‌గా చేరిన దగ్గరి నుంచి డిల్లీరావు తమదైన శైలిలో పనిచేస్తూ అనతి కాలంలోనే ప్రజా కలెక్టర్‌గా గుర్తింపు సాధించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారు.

తమ సమస్యను చెప్పుకునేందుకు ఎవరు ఎప్పుడు వచ్చినా చిరునవ్వుతో పలకరించి.. సావధానంగా విని అప్పటికప్పుడు పరిష్కారానికి సంబంధిత అధికారులకు మార్గనిర్దేశనం చేసేవారు.

గౌరవ ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులతో పాటు ఇతర ప్రముఖుల పర్యటనల సందర్భంలో సమర్థవంతంగా ప్రోటోకాల్, ఆతిథ్యం, అధికారుల సమన్వయం, సమీక్షా సమావేశాల ఏర్పాట్లు.. ఇలా ప్రతి విషయంలోనూ సూక్ష్మ ప్రణాళికతో పనిచేసి ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసి ప్రముఖుల మన్ననలు పొందారు.

### ఎన్నికల సమర్థ నిర్వహణలోనూ ప్రత్యేక గుర్తింపు

సాధారణ ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారిగా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి పోల్డ్ ఈవీఎంలను, ఇతర సామగ్రిని సీల్ వేసి భద్రపరచడం వరకు ప్రతి దశలోనూ సమర్థవంతంగా పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందారు.

విజయవాడలో రెండు విడతల్లో జరిగిన ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కీలక సమీక్షా సమావేశాలకు పటిష్ట ఏర్పాట్లు చేసి ఈసీఐ మన్ననలు పొందారు. కొత్తగా ఓటరు నమోదుతో పాటు ఓటింగ్ శాతం పెంచేలా ఓటర్లను జాగృతం చేయడంలో వినూత్నంగా వ్యవహరించి కలెక్టర్ డిల్లీరావు సఫలీకృతులయ్యారు.

# త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

- రోడ్డు ప్రమాదాలరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతాం
- ఏపీఎస్ఆర్టీసి బస్సుల్లో ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తాం
- ఆర్టీసి బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలోనే కల్పిస్తాం
- రాష్ట్రంలో రోడ్ల స్థితిగతులను మెరుగపర్చేందుకు త్వరలో చర్యలు చేపడతాం
- యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఏడాదిలో 365 రోజులు క్రీడల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తాం
- రాష్ట్ర రవాణా, క్రీడలు & యువజన సర్వీసుల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి, మహానాడు:
రోడ్డు ప్రమాదాలరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు తగ్గట్టుగా రాష్ట్రంలో రహదారుల స్థితిగతులను మెరుగుపర్చడంతో పాటు ఆర్టీసి డ్రైవర్లకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.

ఆదివారం ఉదయం 11.00 గంటల సమయంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్‌లో రాష్ట్ర రవాణా, క్రీడలు & యువజన సర్వీసుల శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రకాశం జిల్లా దర్శిలో రూ.18.51 కోట్ల అంచనా వ్యయంతో డ్రైవింగ్ శిక్షణ మరియు రీసెర్చ్ సంస్థను ఏర్పాటు చేసే ఫైలుపై తొలి సంతకం చేశారు

అనంతరం పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారి ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత నిస్తామని, ప్రభుత్వం మరియు ఆర్టీసి పరంగా అందుకు అవసరమైన అన్ని చర్యలను త్వరలోనే చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని, దు:ఖాన్ని తాను 11 ఏళ్ల వయస్సులోనే స్వయంగా అనుభవించానని, రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోవడం జరిగిందనే ఆవేదనను ఆయన వ్యక్తం చేశారు.

అటువంటి నష్టం, దు:ఖం మరెవ్వరికీ కలుగకుండా ఉండేందుకై అవసరమైన అన్ని చర్యలను త్వరలో తాను చేపడతానని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో రహదారుల స్థితిగతులు అస్తవ్యస్తంగా మారాయని, రోడ్ల స్థితిగతులను మెరుగుపర్చే అంశంపై త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలు అందరికీ ఏపీఎస్ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలోనే కల్పిస్తామన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యం పథకంలో ఎదురయ్యే లోటు పాట్లు మన రాష్ట్రంలో తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

దేశంలోనూ, రాష్ట్రంలోనూ సరైన క్రీడాకారులు లేక ఎంతో వెనుబడిపోయి ఉన్నామని, యువతలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించే క్రీడలు యువతకు ఎంతో అవసరమన్నారు. అటు వంటి క్రీడలను రాష్ట్రవ్యాప్తంగా ప్రోత్సహించే విధంగా మరియు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఏడాదిలో 365 రోజులు క్రీడల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

గత ప్రభుత్వ హయాంలో యువజనులను ప్రోత్సహించే విధంగా ఎటు వంటి కార్యక్రమాలను నిర్వహించకుండా యువజన సర్వీసుల శాఖను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. అటు వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా యువతను, నిరుద్యోగులను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలను చేపడతామన్నారు.

ఈ సందర్భంగా విలేఖరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాదానం చెపుతూ గత ప్రభుత్వం ఏపీఎస్ఆర్టీసిని ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో విలీనం చేయకుండా నిర్వీర్యం చేసిందని, నూతన బస్సులను కొనుగోలు చేయకపోవడమే కాకుండా, మరామ్మత్తులకు గురైన బస్సులను కూడా రిపేరు చేయించకుండా వదిలేసిందన్నారు. కోట్లాది రూపాయలు విలుచేసే ఆర్టీసీ ఆస్తులను బిఓటి పద్దతిలో కారు చౌకగా ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడం జరిగిందన్నారు. వీటన్నింటిపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకునేందుకు త్వరలో ఒక కమిటీ వేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

### వేద మంత్రోచ్ఛారణల మధ్య బాధ్యతలు చేపట్టిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ఆదివారం ఉదయం 11.00 గంటల సమయంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రవాణా, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం నాల్గో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా




రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

మంత్రిగా భాద్యతలు చేపట్టేందుకు సతీసమేతంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతోను అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోత్తంగా ఆ భగవంతునికి శోడషోపచార పూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు.

రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానందరెడ్డి, జీవి రవి వర్మ, చంద్రశేఖర్, ఏపీఎస్ఆర్టీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, క్రీడా శాఖ ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్ వెంకటరమణ, యువజన సర్వీసెస్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ, ఎన్సీసీ అసిస్టెంట్ డైరెక్టర్ కేజియా తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.






## పులివెందులలో జగన్ బిజీ బిజీ

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు, ప్రజలతో బిజీగా గడిపారు. వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పార్టీ కార్యకర్తలను పిలిచి వారితో సెల్ఫీలు దిగారు. నియోజకవర్గంలో పార్టీ ఎలా ఉందని ఆరా తీశారు. ఆయనతో కడప ఎంపి అవినాష్‌రెడ్డి కూడా ఉన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 24, జూన్ 2024

## అధికారుల కోసం

# బ్లాక్ బుక్ రెడీ చేశా..

- రేవంత్ రెడ్డి మూడు నెలల పింఛన్లు ఆపారు
- తెలంగాణ ప్రజలపై కేసీఆర్‌కు వున్న ప్రేమ రేవంత్ రెడ్డికి లేదు
- హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెడితే తాట తీస్తాం
- పొన్నం.. వెంకటేశ్వరస్వామి టెంపుల్‌లో ప్రమాణానికి సిద్ధమా?
- పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఎవరిని విడిచిపెట్టం
- ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డితో కలసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పింఛన్లు రెండు వేల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పారు. వికలాంగులకు నాలుగు వేల నుండి ఆరు వేలకు పెంచుతామని అన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి పింఛన్ల గురించి మర్చిపోయారు. ఇంట్లో అవ్వ,తాతకు పింఛన్ ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. మూడు నెలల పింఛన్లను రేవంత్ రెడ్డి ఆపారు. పింఛన్ల పై ఆధారపడిన అవ్వ,తాతలకు పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదు?

పింఛన్లపై రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నా.

2004 నుండి 2014 వరకు పింఛన్ కేవలం 200 రూపాయలు మాత్రమే. కేసీఆర్ సీఎం అయ్యాక 2014 నుండి పింఛన్లను రెండు వేల రూపాయలకు పెంచారు. కేసీఆర్ సీఎం అయ్యాక 44 లక్షల మందికి పింఛన్లు ఇచ్చారు. 59 వేల కోట్లు పింఛన్లకు కేసీఆర్ కేటాయించారు. తెలంగాణ ప్రజలపై కేసీఆర్ కు వున్న ప్రేమ రేవంత్ రెడ్డికి లేదు.

వంద రోజుల్లో పింఛన్లు పెంచుతామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారు? మేము ప్రశ్నిస్తే మాపై ఎదురుదాడి చేస్తున్నారు. కుటుంబానికి ఇద్దరికి పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వున్న నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదు. కళ్యాణలక్ష్మి చెక్కులను మాకు తెలియకుండా పంపిణీ చేస్తున్నారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మార్వోలకు స్వయంగా లెటర్ రాసినా మంత్రి రావాలని చెక్కులను ఆపుతున్నారు. మా హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెడితే తాట తీస్తాం. 27 వ తేదీతో కళ్యాణలక్ష్మి చెక్కుల కాలపరిమితి ముగుస్తుంది. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని మేము అడుగుతామని భయపడుతున్నారా.?

అధికారం ఎవరికి శాశ్వతం కాదు...? అధికారుల కోసం బ్లాక్ బుక్ రెడీ చేశా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అధికారులకు బ్లాక్ డేస్ వుంటాయి. చెక్కులను ఎమ్మెల్యేకు ఇవ్వవద్దని మంత్రి ఎమ్మార్వోలకు ఆదేశాలు ఇస్తున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వున్న చోట వారే కళ్యాణలక్ష్మి చెక్కులను ఇస్తున్నారు. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు పంచకపోతే హై కోర్టుకు వెళ్తాను.




హుజురాబాద్ ఎమ్మెల్యేకు చెక్కులు ఇవ్వవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్డీవో,ఎమ్మార్వోలకు చెబుతున్నారు. ఫ్లై యాష్ రవాణాలో నాకు పొన్నం ప్రభాకర్ లీగల్ నోటీసులు పంపించారు. మీ లీగల్ నోటీసులకు మా లీగల్ టీమ్ లీగల్ గా సమాధానం చెప్తుంది. అధిక లోడ్‌తో లారీలు నడిపవచ్చా...? రవాణా మంత్రిగా పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలి. పొన్నం ప్రభాకర్ ప్రమేయం లేకపోతే ఓవర్ లోడ్ లారీలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

ఫ్లై యాష్ రవాణాలో పొన్నం ప్రభాకర్ డబ్బులు తీసుకోకపోతే బుధవారం టీటీడీ వెంకటేశ్వరస్వామి టెంపుల్ లో ప్రమాణానికి సిద్ధమా? బుధవారం రోజు పొన్నం ప్రభాకర్ రాకపోతే మరిన్ని నిజాలు బయటపెడతాము

బిఆర్ఎస్ పార్టీకి 34 మంది ఎమ్మెల్యేలు,28 మంది ఎమ్మెల్సీలు,4 రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారితే బిఆర్ఎస్ కు వచ్చే నష్టం లేదు. ఐదు సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. ఐదుగురు ఎమ్మెల్యేలు వున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.

కేసీఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి చేసిన రాష్ట్రాన్ని చూపించే ధైర్యం ఎవరికైనా వుందా? పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఎవరిని విడిచిపెట్టం.

మీ లొసుగులన్ని బయటపెడతాము. హుజురాబాద్‌లో ఈటల రాజేందర్ పార్టీ మారితే బిఆర్ఎస్ జెండా ఎగరలేదా? పార్టీ కంటే పెద్ద ఎవరు కాదు.

ప్రతి ఎమ్మెల్యే గుర్తు పెట్టుకోవాలి. నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఈటెల రాజేందర్‌ను అధికారులు పిలిచారు. ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా ప్రభుత్వ కార్యక్రమాలకు రాలేదు. నేను ఎమ్మెల్యేగా నరేంద్రమోదీ, రేవంత్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ వచ్చినా ప్రభుత్వ ప్రోగ్రామ్ లో పాల్గొంటా.

# రామోజీ సంస్మరణ సభ చిరస్మణీయంగా మిగలాలి

- తాడిగడప-ఎనికెపాడు 100 అడుగుల రోడ్డులో రామోజీ సంస్మరణ సభ
- ఏర్పాటు పరిశీలించిన మంత్రి పార్దసారథి

విజయవాడ:

స్వర్గీయ రామోజీరావు సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మాత్యులు కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు.

ఈనెల 27వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ రామోజీరావు సంస్మరణ కార్యక్రమం పెనమలూరు మండలంలో తాడిగడప-ఎనికెపాడు 100 అడుగుల రోడ్డులో చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఎదుట గల ఖాళీ స్థలంలో ప్రధాన కార్యక్రమం నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్లపై మంత్రి వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.

సి ఆర్ డి ఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, ఢిల్లీ రావు, కృష్ణ ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కృష్ణ జిల్లాలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ రామోజీరావు జీవిత విశేషాలు, పత్రికా రంగానికి చేసిన సేవలపై ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడంతో పాటు షార్ట్ ఫిలిం ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

మంత్రులు,వివిఐపిలకు చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఆవరణ, నాన్ విఐపి లకు, సాధారణ ప్రజానీకానికి వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు.



శానిటేషన్ తాగునీటి సరఫరా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన లైటింగ్ నిరంతర విద్యుత్ సరఫరా పవర్ బ్యాక్అప్ ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రధాన వెన్యూ ప్రదేశంలో డయాస్, బ్యారీకేడింగ్ ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేయాలని, ప్రధాన వెన్యూ రహదారులు మరమ్మత్తులు చేయాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరు అవ్వనున్న దృష్ట్యా, అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.



వివిఐపీలకు, పబ్లిక్కు గ్యాలరీలు ఏర్పాటుచేసి ప్రతి గ్యాలరీకి ఇన్చార్జిలను నియమించాలన్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రధాన వెన్యూకు వచ్చే మార్గాలలో తగిన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పార్కింగ్ ప్రదేశాలను మంత్రి పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు.





సి ఆర్ డి ఏ అదనపు కమిషనర్ అలీం బాష , సమాచార శాఖ అదనపు డైరెక్టర్ ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు కిరణ్ కుమార్, కస్తూరి, సి ఈ మధుసూదన్, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ వాణి, కృష్ణాజిల్లాలో వివిధ శాఖల అధికారులు, ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే సత్యం కుటుంబానికి రేవంత్ పరామర్శ

మంగళగిరి,మహానాడు:

భార్యను కోల్పోయిన కొంపల్లిలోని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాసానికి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. సత్యం సతీమణి రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రేవంత్.. ఆయన పిల్లలను దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. సీఎం రేవంత్ వెంట సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి ఉన్నారు.

## అంగన్వాడీల కష్టం తెలిసిన, గౌరవించిన

# ఏకైక పార్టీ తెలుగుదేశం: జీవీ ఆంజనేయులు

- ఎమ్మెల్యే జీవీని మర్యాదపూర్వకంగా కలిసిన అంగన్వాడీ టీచర్లు

వినుకొండ,మహానాడు:

రాష్ట్రంలో అంగన్వాడీల కష్టం తెలిసిన, గౌరవించిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే అన్నారు ఆ పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. మొదట్నుంచీ వారికి జీతాలు పెంచినా, సౌకర్యాలు కల్పించినా, ఒక అంగన్వాడీని ఎమ్మెల్యేను చేసినా తమ అధినేత, రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఆదివారం ఈపూరు, బొల్లాపల్లి మండలాల అంగన్వాడీ టీచర్లు జీవీ ఆంజనేయులును మర్యాదపూర్వకంగా కలిశారు.

వినుకొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో భారీ ఆధిక్యంతో గెలుపొందిన జీవీ ఆంజనేయులుకు అంగన్వాడీలు పుష్పగుచ్ఛం అందించి, పూల మాలలు వేసి అభినందనలు తెలిపారు. ఆయనను సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యేతో మాట్లాడుతూ అయిదేళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు అంగన్వాడీలు. ఆ మేరకు వారికి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే జీవీ త్వరలోనే అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తర్వాత ఆయన మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం, రాష్ట్రవ్యాప్తంగా కూడా 5 ఏళ్లకు పైబడిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడంలో శ్రద్ధ చూపాలన్నారు. తక్కువ, అతి తక్కువ బరువు కలిగిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణతో కూడిన ఆహారం అందివ్వాలని సూచించారు. ఒక ఎమ్మెల్యే అభ్యర్థిగా అంగన్వాడీ టీచర్ ను చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు అంతా ఆశ్చర్యపోయారని.. కానీ ఇప్పుడు ఆ అంగన్వాడీ టీచర్ ఎమ్మెల్యేగా అందరి ముందు నిల్చున్నారంటూ తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం నుంచి మిరియాల శిరీష కథ గురించి వివరించారు. 2014 -19 మధ్య తెలుగుదేశం పార్టీ హయాంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు భారీగా



పెంచిన విషయాన్నీ ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎమ్మెల్యే జీవీ. అప్పట్లో రూ.7500 ఉన్న అంగన్వాడీ టీచర్ వేతనాన్ని రూ.10,500, రూ.4,500గా ఉన్న ఆయాల వేతనాలను రూ.6 వేలకు పెంచింది చంద్రబాబే అన్నారు. అలానే అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లను కూడా ఇచ్చామన్నారు. రాష్ట్రంలో శిశు మరణాల సంఖ్య తగ్గేందుకు, చిన్నపిల్లలు చనిపోకుండా ఉండేలా చర్యలు చేపడతామని చెప్పారు. గర్భిణీలు సురక్షితంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరిగా

అంగన్వాడీ టీచర్ల మిగిలిన సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రజా ప్రభుత్వంలో అందరికీ త్వరలో మేలు జరుగుతుందనే నమ్మకంతో ఉండాలన్నారు.

# దర్శి అభివృద్ధిలో తొలి అడుగు

- తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో దర్శి అభివృద్ధిలో తొలి అడుగు పడడం ఎంతో ఆనందంగా ఉంది. దర్శి ప్రజల కలల సకారంలో భాగంగా పట్టణంలోని డ్రైవింగ్ శిక్షణ మరియు రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు 18.3 కోట్లు కేటాయిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తొలి ఫైలుపై సంతకం పెట్టడం దర్శి ప్రజల తరపున మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఫ్లో మాగుంట శ్రీనివాస రెడ్డి గారికి, జిల్లా మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామికి, విద్యుత్ శాఖా మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఎన్నికల ప్రచార సమయంలో దర్శి ప్రజల తరపున నేను కోరిన కొన్ని వినతులలో ఒకటైన డ్రైవింగ్ స్కూల్‌పై తొలి సంతకం చేయడం చంద్రబాబు ఆనాడు మాట ఇవ్వడం ఆ మాట నిలుపుకోవడం కూటమి ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వంగా నిరూపణ అయింది. దర్శి అభివృద్ధిలో ఇది ఒక తొలి అడుగుగా చెబు తున్నాను నేను ఆనాడు ఎన్నికల ప్రచారంలో మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి దర్శి సమస్యలపై విన్నవించడం జరిగింది. దర్శి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఏర్పడగానే దర్శి సమస్యలపై ఇటీవల జరిగిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలోనూ జిల్లా మంత్రివర్యులతోనూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మన గౌరవ మంత్రి యువ నేత నారా లోకేష్ సహకారంతో దర్శి అభివృద్ధికి డ్రైవింగ్ స్కూలు అవసరమైన నిధులు కేటాయింపు చేస్తూ గౌరవ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి సంతకం చేయడం పట్ల నాకు ఎంతో ఆనందంగా ఉంది. మిగిలిన సమస్యలను కూడా మన ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు పాటుపడతానని ప్రజలందరికీ తెలియజేస్తూ మరొకసారి మన చంద్రబాబు నాయుడుకి రాంప్రసాద్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**విజయవాడ విశాలాంధ్ర కార్యాలయ ఆవరణలో విశాలాంధ్ర 72వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా.. విశాలాంధ్ర రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టులు ఎంపికైన ఐదుగురిలో పల్నాడు జిల్లా వినుకొండ సీనియర్ జర్నలిస్టు యార్లగడ్డ చంద్రశేఖర్ ఆజాద్‌ని ఘనంగా సన్మానిస్తున్న తెలంగాణ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు. ఏపీ సిపిఐ రాష్ట్ర నాయకులు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి కమిటీ.**



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

7

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 24, జూన్ 2024



## రామలింగేశ్వర స్వామి ఆలయానికి త్వరలోనే మహర్ధశ: జీవీ ఆంజనేయులు

- **రామలింగేశ్వర స్వామి గుడి మెట్ల మార్గం, ఘాట్ రోడ్డు పరిశీలించిన జీవీ, మక్కెన**

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు వినుకొండ కొంగు బంగారం రామలింగేశ్వర స్వామి వారి ఆలయానికి త్వరలోనే మహర్ధశ తీసుకు వస్తామని స్పష్ట ం చేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఏళ్లు గా ఎదురుచూస్తోన్న ఆ పనులన్నీ పూర్తిచేసి సకల వసతులతో అందరికీ స్వామి దర్శన భాగ్యం కలిగేలా చేస్తామని పునరుద్ఘాటించారాయన. వినుకొండ కొండపై ఉన్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ మెట్ల మార్గాన్ని, ఘాట్‌రోడ్‌ను అధికారులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పరిశీలించారు. ఇంజినీర్లతో కలిసి మెట్ల మార్గంతో పాటు ఘాట్‌రోడ్ పరిశీలించారు. మెట్లమార్గం పునరుద్ధరణకు చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. ముందుగా వరసిద్ధి వినాయకస్వామి వద్ద జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు, మల్లికార్జునరావు పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడిన జీవీ పల్నాడు జిల్లాలో అనుకున్న రీతిలోనే ఏడుకు ఏడు అసెంబ్లీలతో పాటు ఎంపీ స్థానాన్ని భారీ మెజార్టీలతో గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. వినుకొండ ప్రజలందరి ఆశీస్సులతోనే 3వసారి శాసనసభ్యుడిగా గెలిచానని.. అందుకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి గెలిపిండం ఎప్పటికీ మరిచిపోలేనని .. ప్రతిగా ఇచ్చిన ప్రతిమాట నెరవేర్చే దిశగానే ఒక్కొక్క అడుగు ముందుకెళ్తామన్నారు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం తర్వాతి రోజే లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు, మొక్కుబడి చెల్లించి మెట్ల మార్గం పరిశీలనకు రావడమే అందుకు నిదర్శనమన్నారు జీవీ. వరసిద్ధి వినాయకస్వామి వద్ద పూజలు చేసిన తర్వాత ఎమ్మెల్యేగా మొదటి కార్యక్రమం ప్రారంభించిన ట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లు మెట్లమార్గం మూసివేసి భక్తులు వెళ్లేందుకు దారి లేకుండా చేశారన్నారు. కొండపైన బ్లాస్టింగ్ తర్వాత కూడా మెట్లమార్గం బాగు చేయక పోవడం దారుణ మన్నారు జీవీ. ఇక ఆలయ అభివృద్ధి, మరమ్మతుల పనులపై ఏమాత్రం ఆలస్యం జరగదని.. భక్తుల కోరిక మేరకు ఆ పనుల కోసం ప్రత్యేక కమిటీ వేసి బాధ్యతలు అప్పగిస్తా మన్నారు. రామలింగేశ్వరస్వామి గుడి గత కమిటీనే బలో పేతం చేసి అవసరమైతే భక్తుల విరాళాలతో పాటు తామంతా సాయం చేసి మెట్లమార్గం త్వరలోనే పూర్తయ్యేలా చూస్తామ న్నారు జీవీ. అలానే ఘాట్ రోడ్ కూడా పూర్తి చేస్తామన్నారు. పైకి తారురోడ్డుతో పాటు కొండపై రామలింగేశ్వరస్వామి గుడి నిర్మాణాన్నీ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆ విషయంలో స్థానిక శాసనసభ్యుడిగా అందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తారురోడ్ వేయడానికి నిధులు సరిపోవని అధికారులు తన దృష్టికి తీసుకొచ్చారని, మళ్లీ అంచనాలు వేయించి తారురోడ్ వేయించడానికి అవసరమైన నిధులు తీసుకొస్తామన్నారు. ఘాట్‌రోడ్ నిర్మాణానికి ఇంకా ఏమేమి అవసరమో అంచనాలు వేయించి త్వరలోనే చంద్రబాబు సహకారంతో ఈ ఘాట్‌రోడ్‌ను పూర్తి చేస్తామని తెలిపారు. తర్వాత మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు భక్తుల కోరిక మేరకు మెట్ల మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జీవీ ఆంజనేయులుతో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ దారిలో వెళ్లి దేవుడిని దర్శించుకోవాలన్నది నాలుగేళ్లుగా తమ కోరికని అన్నారు. మెట్ల మార్గం ద్వారా ఎంతోమంది కొండపైన శివుడిని దర్శించుకుంటారని తెలిపారు మక్కెన. ఘాట్‌రోడ్ నిర్మించినప్పటికీ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఈ మెట్ల మార్గాన్ని ఉంచాలని గతంలో తాను సూచించినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లే అయిందని.. జీవీ రాకతో ఇంతకాలానికి మళ్లీ మంచిరోజులు వచ్చాయన్నారు. ఆనాడు కమిటీ ఏర్పాటు చేసి ఘాట్‌రోడ్ నిర్మాణానికి జీవీ ఆంజనేయులు దంపతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారని, మళ్లీ ఈనాడు ఆ కమిటీని పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఆయన ఆధ్వర్యంలోనే పూర్తి చేస్తారన్నారు మక్కెన మల్లికార్జున రావు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొణిజేటి నాగశ్రీను రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా..

**గుంటూరు, 23, జూన్ 2024:** జిల్లా ప్రజలు గొప్ప మెజారిటీతో మమ్మల్ని గెలిపించారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజల అవసరాలు తీర్చాల్సి వుందని, అందుకు ప్రజాప్రతినిధులు , అధికారులు కలసి పని చేద్దాం అని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గుంటూరు నగరంలో సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, మౌళిక వసతుల కల్పన, నగర అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంపై కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి , ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవీ, నగరపాలక సంస్థ,




ప్రజారోగ్య, టిడ్కో అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశంలో తొలుత నగర కమిషనర్ ప్రస్తుతం నగరపాలక సంస్థ ఆదాయ వ్యయాలు, త్రాగునీటి సరఫరా, రోడ్ల విస్తరణ, ప్రధాన డ్రైన్లలో పూడికతీత పనులు, పార్క్ లు, ఇటీవల కాలంలో చేపట్టిన డ్రైన్లు, రోడ్లు, ఎన్.క్యాప్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే నగరానికి ప్రతిష్టాత్మకంగా నిలిచే పివికె నాయుడు మార్కెట్ నిర్మాణం, మానస సరోవరం అభివృద్ధి, అధునాతన స్లాటర్ హౌస్ నిర్మాణం, బిఆర్ స్టేడియం అభివృద్ధి, నార్ల ఆడిటోరియం అభివృద్ధి, అందుకు అవసరమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు, నిధుల అవసరం పై మ్యాప్ లు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో అధిక ప్రాధాన్యతగా త్రాగునీరు సరఫరా, మౌళిక వసతుల కల్పన, యుజిడి పనుల పురోగతి చేపట్టాల్సి వుందన్నారు. రానున్న 45 రోజుల్లో గుంటూరు నగరంలో అభివృద్ధి గతంలో పోలిస్తే మెరుగ్గా ఉండేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. త్వరలో నగరంలో సమస్యల పరిష్కారం కోసం జిఎంసిలోని విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు



నిర్వహిస్తా మని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కడైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అమృత్ పథకం 2.0 ద్వారా విలీన గ్రామాల్లో త్రాగునీరు అందించేందుకు 45 రోజుల్లో డిపిఆర్ సిద్దం చేయాలన్నారు. పివికె నాయుడు మార్కెట్ నిర్మాణం, మానస సరోవరం, బిఆర్ స్టేడియం, నార్ల ఆడిటోరియంల అభివృద్ధిపై, దీర్ఘ కాలంగా విస్తరణ పనులు పెండింగ్ లో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్ 3 పూర్తికి, నగరంలో పచ్చదనం పెంపుకు తదుపరి సమావేశంకు తగిన నివేదికలు, వివిధ ప్రతిపాదనలతో అధికారులు హాజరు కావాలన్నారు. జిఎంసి పరిధిలో అభివృద్ధి పనులకు తగిన నిధుల కోసం ఆదాయం పెంపు మార్గాలను చూడాలన్నారు. జిఎంసి పరిధిలో జరిగిన యుజిడి పనులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ.ని ఆదేశించారు. గుంటూరు సిటీ సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అందుకు అధికారులను సమన్వయం చేసుకొని కృషి చేయడం జరుగుతుందన్నారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో రానున్న కాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడానికి అధికారుల చర్చించామని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవీ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని నగరంలోని ప్రధాన డ్రైన్లలో పూడిక తీత పనులు వేగంగా చేపట్టాలని, పారిశుధ్య పనుల్లో కూడా మరింత మెరుగుదల ఉండాలన్నారు.

ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు నగరంలో 10 ఏళ్లకు ముందు విలీనమైన గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించడానికి జిఎంసి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో జిఎంసి ఎస్ఈ శ్యాం సుందర్, సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాస్, టిడ్కో ఎస్ఈ కోటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది

- **మౌళిక వసతుల కల్పనకు కూడా నిధులు లేని పరిస్థితి**
- **ప్రతివారం అభివృద్ధి పనులపై సమీక్ష**
- **కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

**గుంటూరు, 23 జూన్, మహానాడు:** గుంటూరు నగరంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన త్రాగునీరు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగులు పనులను అధికారుల సమన్వయంతో త్వరలోనే పూర్తి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.





ఆదివారం కలక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతిపై కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గుంటూరు తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవీ తో కలసి జియంసి ఇంజనీరింగ్ , పబ్లిక్ హెల్త్ అధికారులు , టిడ్కో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మీడియా వారితో మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధానమైన సమస్యలు ఉన్నాయని , అందులో ముఖ్యంగా త్రాగునీరు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు ప్రధానమైనవన్నారు. వీటన్నింటికి కేంద్ర ప్రభుత్వ నిధులు, వరల్డ్ బ్యాంక్ నిధులు అందజేయడం జరిగిందని , కాని గత ప్రభుత్వం నిధులను దారి మళ్ళించిందని తెలిపారు. నిధుల మళ్లింపు వలన , నిధులు లేకపోవడం వలన కాంట్రాక్టర్లకు ప్రభుత్వంపై నమ్మకం లేక చాలా టెండర్లు వివిధ దశలలో ఆగిపోయి వున్నాయని, వీటన్నింటిపై అధికారులతో సమీక్ష నిర్వహించి ఏఏ దశల్లో పనులు ఆగిపోయాయి , వాటిని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయాలు చర్చించడం జరిగిందన్నారు. రాజకీయంగా అందరం ఒకమాటపై ఉన్నామని , ఏమైనా సమస్యలు వున్నా అందరూ సమన్వయం చేసుకుందామని, అధికారులందరితో ప్రతి నెల రివ్యూ పెట్టుకొని సమస్యలను పరిష్కరించుకునేలా ముందుకు వెళతామని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం వద్ద , కార్పొరేషన్లలో ఫండ్స్ లేవని , త్రాగునీరు ప్రాజెక్ట్స్ , అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను రెండు , మూడు సంవత్సరాలు ఆపలేమని, వీటికి నిధులు ఏ విధంగా సమీకరించాలనే విషయమై చర్చించడం జరిగిందన్నారు. ఆగిపోయిన కొన్ని ప్రాజెక్ట్స్‌ను గుర్తించడం జరిగిందని, జియంసి కమిషనర్ వీటి మీద క్రొత్త డి పి ఆర్ లు తయారు చేయడం లేదా ఆల్టర్ నేటివ్ గా తయారు చేస్తారని , ఇందుకు 40 నుండి 60 రోజుల సమయం కేటాయించడం జరుగుతుందన్నారు.

నిధులు సమీకరించేందుకు ఉన్నటువంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టామని, అధికారుల సహ కారంతో అర్ధాంతరంగా నిలిచిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం తరువాత సెల్ఫ్ ఫైనాన్స్ కలిగిన అతి పెద్ద కార్పొరేషన్ గుంటూరు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్ నిధులను వాళ్ళ చేతుల్లోకి తీసుకొని కార్పొరేషన్ చేయాల్సిన పనులను కూడా చేయలేని పరిస్థితి కల్పించారన్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో వుందని , మంత్రి గారి ఆధ్వర్యంలో వీటిపై కూలంకుషంగా చర్చించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గ్రామాల్లో మంచి నీటి సౌకర్యం కల్పించలేదన్నారు. గత తెలుగుదేశం పాలనలో ప్రాజెక్ట్స్ కు కేటాయించిన నిధులను దారి మళ్లించడం జరిగిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా దారి మళ్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమానికి నగరపాలక సంస్థ సహకరించాలని కోరుతున్నానన్నారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన పరిస్థితులు వున్నాయని , శాసన సభ్యునిగా గెలిచి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే క్రమంలో మంత్రి వర్యులతో కలసి కార్పొరేషన్ ప్రాజెక్టులపై సమీక్షించడం జరిగిందన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు, మంచినీరు ఎక్కడి నుండి ఎంత వాల్యూం వాటర్ వస్తున్నది, గుంటూరులోని పది లక్షల మంది జనాభాకు ఎంత నీరు కావలసి వస్తుందో, గుర్తించిన స్లమ్ ఏరియాలలో ఎంత మంచినీరు సరఫరా జరుగుతున్నది అనే విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో మురికి నీరు ఇళ్ళల్లోకి ప్రవహించే ప్రమాదం ఉన్నందున అక్కడ చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు, డయేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండా ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విధంగా కార్పొరేషన్ అధికారులకు దశదిశ నిర్దేశించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో పేదవర్గాలకు పెద్ద ఎత్తున అండగా వుండే కార్యక్రమాలు చేస్తామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవీ మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తులపై చర్చించడం జరిగిందని , గుంటూరు కార్పొరేషన్ జీరో బడ్జెట్ గా నిలిచిపోయిందన్నారు. నిధులు ఏ విధంగా సమీకరించవచ్చో ప్రాణాళికాబద్ధంగా ఆలోచించడం జరిగిందన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో ఉత్పన్నమయ్యే సమస్యలను అత్యవస రంగా గుర్తించాలని కమిషనర్‌ను కోరడం జరిగిందన్నారు. రోడ్ల ప్యాచ్ వర్క్స్, విద్యుచ్ఛక్తి సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి వర్యులను కోరడం జరిగిం దన్నారు. టౌన్ ప్లానింగ్ సమస్యలపై అవగాహన కల్పించుకొని మంత్రి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నా ఓమన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్. ఈ శ్రీనివాస్, , గుంటూరు నగరపాలక సంస్థ ఎస్ ఈ శ్యాం ప్రసాద్, టిడ్కో ఎస్. ఈ కోటేశ్వర రావు, సిటీ ప్లానర్ ప్రదీప్ , సియంఓ హెచ్ డా. ఆశ, ఈఈ లు, ఎం హెచ్ ఓ లు, డిప్యూటీ కమిషనర్లు , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అమెరికాలో కాల్పులు..

- **బాపట్ల జిల్లాకు చెందిన గోపికృష్ణ మృతి**



**బాపట్ల,మహానాడు:** అమెరికాలో దుండగుడు జరిపిన కాల్పుల్లో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని ఏపీలోని బాపట్ల జిల్లాకు చెందిన దాసరి గోపీకృష్ణ (32)గా గుర్తించారు. కర్లపాలెం మండలం యాజలికి చెందిన గోపీకృష్ణ జీవనోపాధి కోసం 8 నెలల క్రితం అమెరికా వెళ్లాడు.

ఆర్కెన్సాస్లోని ఓ సూపర్మార్కెట్లో పని చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం గోపీకృష్ణ కౌంటర్లో ఉండగా.. ఓ దుండగుడు నేరుగా వచ్చి తుపాకీతో అతడిపై కాల్పులు జరిపాడు. తీవ్రగాయాలతో గోపి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అనంతరం దుండగుడు ఓ వస్తువు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ తర్వాత గోపీకృష్ణను ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. ఈ సమాచారం తెలియడంతో అతడి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. గోపి స్వగ్రామం యాజలిలో విషాదఛాయలు అలముకున్నాయి. మరోవైపు దుండగుడు కాల్పులు జరిపిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి...

గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌ని గుంటూరులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి, గళ్ళా రామచంద్ర రావు



8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 24, జూన్ 2024




## గౌతమ్ తొలి థియేటర్ స్టేజ్ పెర్ఫామెన్స్ అద్భుతం

**నమ్రతా శిరోద్కర్**

నమ్రతా శిరోద్కర్ తన కుమారుడు గౌతమ్ లండన్‌లో ఇచ్చిన తొలి థియేటర్ స్టేజ్ ప్రదర్శనను గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. "గౌతమ్ ఫస్ట్ థియేటర్ స్టేజ్ పెర్ఫామెన్స్ అద్భుతంగా ఉంది. చూసిన వారంతా ఎంజాయ్ చేశారు. స్నేహితులు, కుటుంబంతో కలిసి ఇక్కడకు రావడం సంతోషంగా ఉంది" అని ఆమె పోస్ట్ చేశారు. ఈ ప్రదర్శనకు మహేష్ బాబు, సితార, నమ్రతా సోదరి శిల్పా తదితరులు హాజరయ్యారు.

## "మధురం" టీజర్ చాలా ప్రామిసింగ్ గా వుంది : నితిన్

యంగ్ హీరో ఉదయ్ రాజ్ హీరోగా స్టన్నింగ్ బ్యూటీ వైష్ణవి సింగ్ హీరయిన్ గా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై



టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో టేస్ట్ ఫుల్ ప్రొడ్యూసర్ యం.బంగారాజు నిర్మిస్తోన్న చిత్రం 'మధురం'. ఎ మెమొరబుల్ లవ్ అనేది టాగ్ లైన్. టీనేజ్ ప్రేమ కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని .. సెన్సార్ కార్యక్రమాలను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రం టీజర్ ను రెటిరో స్టార్ నితిన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హీరో ఉదయ్ రాజ్, దర్శకుడు రాజేష్ చికిలే, నిర్మాత బంగారాజు, ప్రొడక్షన్ మేనేజర్స్ వర్మ, టోనీ పాల్గొన్నారు. అనంతరం రెటిరో స్టార్ నితిన్ మాట్లాడుతూ.. 'మధురం సినిమా టీజర్ లాంచ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. టీజర్ చాలా ప్రామిసింగ్ గా ఉంది. డెఫినెట్ గా మంచి హిట్ అవుతుంది. స్వీట్, ఇన్నోసెంట్, ఒక జెన్యూన్ గా వుంది. చూస్తుంటే అవుట్ అండ్ అవుట్ లవ్ స్టోరీలా వుంది. ఈ సినిమా హిట్ అయి టీం అందరికీ మంచి బ్రేక్ రావాలి. నిర్మాత బంగారాజు, దర్శకుడు రాజేష్, హీరో ఉదయ్ అండ్ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు.

## 'మిస్టర్ బచ్చన్' కాశ్మీర్ వ్యాలీలో
# మెలోడీ డ్యూయెట్ సాంగ్ షూట్

మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ "మిస్టర్ బచ్చన్" ప్రస్తుతం బ్యూటీఫుల్ కాశ్మీవ్యాలీలో టీం సాంగ్ షూట్ జరుపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే 90% షూటింగ్ పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకుంది. తాజా షెడ్యూల్‌లో రవితేజ, భాగ్యశ్రీ బోర్స్‌పై బ్యూటీఫుల్ మెలోడీ డ్యూయెట్ ని షూట్ చేస్తున్నారు. ఈ పాటకు స్టార్ కొరియోగ్రఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కాశ్మీర్‌లోని అద్భుతమైన లోకేషన్ లో ఈ పాట చిత్రీకరణ గత నాలుగు రోజులుగా కొనసాగుతోంది. ఈరోజు ఈ సాంగ్ షూట్ చివరి రోజు. లొకేషన్ సెలెక్షన్, సాంగ్ జానర్ సినిమాలో విజువల్ ఫీస్ట్, ఎమోషనల్ ఎలిమెంట్ ని యాడ్ చేస్తోంది. 90% చిత్రీకరణ పూర్తి కావడంతో, మిగిలిన పార్ట్స్ ని చిత్రీకరించే దిశగా టీమ్ శరవేగంగా పని చేస్తోంది.





## ప్రియుడిని పెళ్ళాడిన స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా తన ప్రియుడు జహీర్ ఇక్బాల్ ను పెళ్లి చేసుకున్నారు. కొద్దిమంది బంధువులు, మిత్రుల సమక్షంలో వీరి వివాహం ముంబైలో ఘనంగా జరిగింది. వెడ్డింగ్ ఫొటోలను సోనాక్షి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. పెళ్లి సమయంలో ఆమె తెలుపురంగు 'చికంకారి' ఎంబ్రాయిడరీ చీర ధరించారు. వీరి పెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ప్రభాస్ కల్కికి నాగ్ కామెంట్

పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ కల్కి 2898 ఏడీ మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. స్టార్ హీరో ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కుతున్న కల్కిని భారీ బడ్జెట్ తో వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై వేరే లెవెల్ లో అంచనాలు నెలకొన్నాయి. హాలీవుడ్ రేంజ్ లో ఉండనున్న ఈ చిత్రం కోసం అంతా ఎదురుచూస్తున్నారు. రీసెంట్‌గా మేకర్స్ రిలీజ్ చేసిన సెకండ్ ట్రైలర్ ఎలా దుమ్మురేపుతుందో తెలిసిందే. యూట్యూబ్‌లో నెంబర్ వన్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతూ రికార్డ్ స్థాయిలో వ్యూస్ దక్కించుకుంటోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటికే డైరెక్టర్ రాజమౌళితో పాటు పలువురు సెలబ్రిటీలు కల్కి ట్రైలర్ పై నెట్టింట స్పందించారు. మూవీ టీమ్ కు బెస్ట్ విషెస్ తెలిపారు. తాజాగా కింగ్ నాగార్జున రెస్పాండ్ అయ్యారు. అయితే సోషల్ మీడియాలో ఎప్పుడూ పెద్దగా యాక్టివ్ గా ఉండని నాగ్.. నేడు కల్కి ట్రైలర్ పై ప్రశంసలు కురిపించారు. "ఏం ప్రపంచం.. సృష్టించారు మీరు నాగీ!!! మన భారతదేశపు అపురూపమైన కథలను తెరపైకి తీసుకువస్తున్నారు!!

చిత్రాన్ని చూసేందుకు ఉబ్బితబ్బిబ్బవుతున్నాను.. ఎక్సైట్‌గా ఫీల్ అవుతున్నాను!! అమిత్ జీ ఫైర్.. కమల్ జీ జస్ట్ వావ్!! ప్రభాస్.. ప్రయోగాలు చేసే నీ ధైర్యాన్ని మెచ్చుకుంటున్నాను" అని ట్వీట్ చేశారు. కల్కి మేకర్స్ అయిన అశ్వినీదత్, స్వప్న దత్, స్వీటీని తన ఫేవరేట్ నిర్మాతలుగా పేర్కొంటూ.. ఆల్ ది



బెస్ట్ చెప్పారు నాగార్జున. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదిస్తాడని రాసుకొచ్చారు. ప్రస్తుతం నాగ్ ట్వీట్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. అయితే నాగార్జున.. సినిమాల కోసం పెద్దగా ట్వీట్ చేయడం ఎప్పుడూ చూడలేదని నెటిజన్లు చెబుతున్నారు. ఇప్పుడు ఇంతలా ప్రశంసలు కురిపించారంటే.. కల్కి రేంజ్ ఎలా ఉందో తెలుస్తుందని అంటున్నారు.

## శివ రాజ్‌కుమార్, కార్తీక్ అద్వైత్ బైలింగ్వల్ మూవీ

కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీ "హ్యాట్రిక్ హీరో", కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్ సౌత్ ఇండియాలో బిజియస్ట్ యాక్టర్స్ లో ఒకరు, లీడ్ రోల్స్ తో పాటు, జైలర్, కెప్టెన్ మిల్లర్. ఇతర ప్రముఖ చిత్రాలలో ప్రత్యేక పాత్రలు చేయడంలో శివన్న పాపులర్. నిన్న శ్రీమతి గీతా శివ రాజ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా శివ రాజ్‌కుమార్ నెక్స్ట్ మూవీని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ కన్నడ తెలుగు బైలింగ్వల్ ఫిల్మ్ ని కార్తీక్ అద్వైత్ దర్శకత్వంలో పద్మజ ఫిలింస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో భువనేశ్వరి పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, సుధీర్ పి నిర్మిస్తున్నారు. మేకర్స్ కొత్తగా విడుదల చేసిన పోస్టర్ ద్వారా శ్రీమతి గీతా శివ రాజ్‌కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, అనౌన్స్ మెంట్ కి పర్సనల్ టచ్ జోడించి, ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఎక్సయిట్మెంట్ ని పెంచడం ద్వారా మూవీని



అనౌన్స్ చేశారు. కార్తీక్ అద్వైత్ గతంలో విక్రమ్ ప్రభుతో 'పాయుమ్ ఒలి నీ యెనక్కు' తమిళ చిత్రానికి దర్శకత్వం వహించాడు. ఈ హై-ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ ప్రాజెక్ట్‌తో శాండల్‌వుడ్‌లోకి అడుగుపెట్టారు, ఇది అతని సెకెండ్ డైరెక్షనల్ వెంచర్. శివరాజ్ కుమార్‌ని కంప్లీట్ కొత్త లుక్, క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసే ఈ మూవీపై అభిమానులలో భారీ అంచనాలు వున్నాయి. స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది, ఇప్పటికే మ్యూజిక్ కంపోజిషన్ జరుగుతోంది. అఫీషియల్ లాంచ్ వేడుక ఆగస్ట్‌లో వుంటుంది, షూట్‌ను ఫార్మల్ గా కిక్ స్టార్ట్ చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమలో విజయవంతమైన చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్న నిర్మాత ఎస్ ఎన్ రెడ్డి ఈ బైలింగ్వల్ వెంచర్ కోసం సుధీర్ పి.తో కొలబరేట్ అవుతున్నారు.

# "రేవు" పార్టీలో హేమాహేమీలు

"రేవు" పార్టీలో హేమా హేమీలు.

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రంలో గురు తేజ్, సుమేష్ మాధవన్, హేమంత్ ఉద్భవ్, లీలా వెంకటేష్ కొమ్మూరి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి నిర్మిస్తున్నారు. నవీన్ పారుపల్లి సమర్పకులు గా ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు. సినిమా ప్రొడక్షన్ పర్యవేక్షకులుగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "రేవు" సినిమా త్వరలో



గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ మూవీ టీమ్ ఫ్యాషన్ షో మరియు స్పెషల్ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో చిత్ర బృందం తో పాటు మురళీ



మోహన్, ఆర్జీవీ, అనన్య నాగళ్ల, సంపత్ నంది, ఉత్తేజ్ గెస్టులుగా పాల్గొని సందడి చేశారు.

మురళీ మోహన్ మాట్లాడుతూ.. రేవుల దగ్గర జీవనం గడిపే మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారులు వారి శ్రమను దోచుకుంటారు. చేపలను వారు చెప్పిన రేటుకే కొనాలని షరతులు విధిస్తారు. మత్స్యకారుల జీవితాల్లోని ఇలాంటి ఇబ్బందులను నేపథ్యంగా ఎంచుకుని రేవు సినిమా చేయడం మంచి ప్రయత్నం. ప్రభు నాకు ఈ సినిమాను అంతా కొత్తవాళ్లు చేస్తున్నారు, బాగా చేశారని చెప్పినప్పుడు ఆసక్తిగా అనిపించింది. ప్రభు మనకున్న ఫిలిం జర్నలిస్టుల్లో ది బెస్ట్ పర్సన్. ఆయనను ఈ సినిమాకు పర్యవేక్షకుడిగా పెట్టుకోవడం మంచి నిర్ణయం. అలాగే మరో సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు ఈ సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా చేస్తున్నారు. స్టార్స్ ఉన్న సినిమా హిట్ అవ్వడం కంటే కొత్త వాళ్లతో చేసిన సినిమా హిట్ అయితే ఆ కిక్కే వేరు. ఆ సంతోషం పర్వతనేని రాంబాబు గారికి, ప్రభు గారికి, ప్రొడ్యూసర్ డాక్టర్ మురళీ గింజుపల్లి గారికి దక్కాలని కోరుకుంటున్నా. దర్శకుడు హరినాథ్ పులి చూడటానికి చిన్నవాడైనా సినిమా బాగా తెరకెక్కించాడు. స్టార్ సినిమాలకు ఓపెనింగ్స్ బాగా వస్తాయి కానీ చిన్న సినిమాకు బాగుందని మౌత్ టాక్ మొదలైతే హౌస్ ఫుల్స్ అవుతాయి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144